మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 08.04.2026 | సంపుటి : 01 | సంచిక : 92 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 08.04.2026 | Volume : 01 | Issue : 92 | Pages : 12 | Cost : 2/- |

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

- పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :**తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత

మిగతా2లో...

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్




## ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

కేరళం సీఎం లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :** తెలంగాణ రాష్ట్రంలో 2014-2023 మధ్య పరిపాలనకు, తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆకాలం బీఆర్ఎస్-బీజేపీ దుష్పరిపాలన అని తప్పించుకొనే ప్రయత్నం చేశారు. అదే సమయంలో కేరళంలో మాత్రం గత యూడీఎఫ్ ప్రభుత్వాల వల్లే అభివృద్ధి జరిగిందని పునరుద్ఘాటించారు. కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన ప్రత్యుత్తరంలో 2023-24 నిటిఆయోగ్ ఎస్డీజీ సూచికను ప్రస్తావించిన విషయం

మిగతా2లో...

## ముగిసిన ప్రచారం

నేడు మూడు రాష్ట్రాల్లో పోలింగ్



**న్యూఢిల్లీ ,ఏప్రిల్ 07 :** కేరళం, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. ఈ రాష్ట్రాల శాసనసభలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరుగనుంది. కేరళంలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ప్రధాన పోటీ జరుగుతుండగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. 2021 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 97 శాతం నెరవేర్చామంటూ ఎల్డీఎఫ్ ప్రోగ్రెస్

మిగతా2లో...

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

● బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల ● నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 07 :** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటు న్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.

మిగతా2లో...

## తెలంగాణ సీఎంను నమ్మొద్దు

- ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధం
- కేరళంలో వామపక్ష ప్రభుత్వ అద్భుత పాలన కొనసాగాలి
- ఎల్డీఎఫ్‌ను గెలిపించండి
- కేరళ ఓటర్లకు కల్వకుంట్ల కవిత వీడియో




## యూరియాను శాస్త్రీయంగా వాడాలి

యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది: మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఏప్రిల్ 07 :**దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు

మిగతా2లో...

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు

మావోయిస్టు అడ్డాల్‌ఓ అభివృద్ధి పరుగులు

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి




**ములుగు,ఏప్రిల్ 07 :**తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో


మిగతా2లో...

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 07 :** ప్రాచీనకాలం నుంచి కొన సాగుతోన్న సంప్రదా యాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళకకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడ మనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయ సమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు

మిగతా 2లో...

# కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

● అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి ● అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ● పరిగి వెళ్తుండగా అప్పా జంక్షన్ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్ట్ ● కొద్దిసేపు హైడ్రామా, శంషాబాద్ పీఎస్‌కు తరలింపు



**గండిపేట,ఏప్రిల్ 07 :** రేవంత్‌రెడ్డి పాలన అంటే గడీ, బేడీల పాలన అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్ రావు విమర్శించారు. పేదల భూములపై రాబందులా రేవంత్‌రెడ్డి వాలుతున్నాడని విమర్శించారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలివ్వాల్సింది పోయి గుంజుకుంటా రా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో ఇండిస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా భూములు కోల్పోతున్న రాపోలు, కాడ్లాపూర్ రైతులను పరామర్శించడానికి బీఆర్ఎస్ నేతలు మంగళవారం ఉదయం కోకాపేటలోని హరీశ్‌రావు

మిగతా2లో...

## అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక



## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అంద జేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లన ు తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పు డు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్య టించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపా డుకుం టూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుం డా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభు త్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసి న రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉ జ్వ ల భవిష్యత్తుకోసంవేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దీన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు.

## కాంగ్రెస్‌ది గడీ బేడీల పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటి నుంచి బయలుదేరారు. అయితే అక్కడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా మాజీ మంత్రులు పి.సబితారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు పలువురు పరిగి బయలుదేరగా.. రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని అప్పా జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో తెలియకపోవడంతో బీఆర్ఎస్ నేతలు పోలీసుల కాన్వాయుని ఫాలో అయ్యారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలను శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పుచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా కోకాపేట, శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యమని గొప్పగా చెప్పుకునే సీఎం ఏడో గ్యారంటీ ఎక్కడీ అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులు పోరాటం చేస్తుంటే పోలీసులను పెట్టి దౌర్జన్యంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారనీ, ఇప్పుడు రైతులను కలవకుండా నిర్బంధాలు పెడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట భూములను లాక్కొని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏమిటనీ ప్రశ్నించారు. రైతులతో మాట్లాడటానికి, వారికి భరోసా కల్పించడానికి వెళుంటే మార్గమధ్యలో అరెస్టు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దౌర్జన్యాలను ఎదుర్కొంటామని, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రెండు, మూడు పంటలు పండే భూముల్లో చేపట్టిన బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నోటిఫికేషన్ వెనక్కి తీసుకునే వరకూ తమ పార్టీ రైతుల తరపున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ఇలాక అని, అక్కడ పచ్చని వ్యవసాయ భూములను గుంజుకోవడం దారుణమని అన్నారు. అధికారంలోకి రాకముందు పోడు భూములకు, అసైన్ భూములకు పట్టాలిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన పేరుతో పేదల భూములను లాక్కోవడం సరికాదన్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్టు రాష్ట్రంలో సీఎం పాలన సాగుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల భూములను వారికి దక్కకుండా చేయడం బాధాకరమన్నారు. కోహెడ వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన స్థలంలో కాదని మరో చోట మార్కెట్ యార్డు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2016 నుంచి కోర్టులో కేసు ఉన్న స్థలాన్ని మార్కెట్‌యార్డుకు కేటాయించి, ప్రభుత్వ స్థలాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడం సరికాదని తెలిపారు. కోహెడ మార్కెట్ యార్డు విషయంలో తాము చెప్పిన విషయాన్నే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా ఈ రోజు చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదల భూములు వారికే దక్కేలా పోరాడుతామని స్పష్టం చేశారు.

## యూరియాను శాస్త్రీయంగా వాడాలి

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

## అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**సూర్యాపేట,ఏప్రిల్ 07:** అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలిస్తే ఉపేక్షించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర సరిహద్దుల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతులపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని స్పష్టం చేశారు. ఈ రబీ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉందని తెలిపారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,251 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అందుబాటులో 16 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయని తెలిపారు. అంతకుముందు హుజూర్ నగర్ రామస్వామి గట్టు సమీపంలో ఐటీ కాలేజీతో పాటు మోడల్ కాలనీ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 116 ఎకరాల్లో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పుకొచ్చారు. కాలనీ నిర్మాణానికి రూ.125 కోట్లు ఖర్చు, అదనంగా రూ.20 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎలాంటి పైరవీలకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మొదటి విడతలో 1500 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులో మోడల్ కాలనీ ప్రారంభోత్సవం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

**వాషింగ్టన్,ఏప్రిల్ 07 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు.

## ఆ లెక్కలతో మాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. దీనిపై మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి మరో లేఖ రాసారు. అనేక రాష్ట్రాల సీఎంలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో వేధిస్తున్నదనీ, కానీ కేరళం సీఎం జోలికి వెళ్లట్లేదంటూ పినరయి విజయన్ ప్రభుత్వ నిజాయితీని శంకిస్తూ ఆ లేఖలో రాసుకొచ్చారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఉమెన్ చాందీల కృషే కారణమంటూ ఆ క్రెడిట్‌ను తమపార్టీ ఖాతాలో వేసుకొనే ప్రయత్నం చేశారు.కేరళంలో ఉపాధి లేక యువత విదేశాలకు వెళ్తున్నారని విమర్శించిన ఆయన, విదేశీ మారకద్రవ్యం రూపంలో దేశానికి వస్తున్న సంపదను విస్మరించే ప్రయత్నం చేశారు. తెలంగాణలో మాదిరే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం వంటివి కేరళంలో అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డిది అబద్ధాలతో కూడిన వితండవాదం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వీడియో సందేశం విడుదల చేసిన విషయం తెలిసిందే.

## ముగిసిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్టును విడుదల చేసింది. సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ గత దశాబ్ద కాలంగా కేరళంలో అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. 2021 ఎన్నికలలో ఎల్డీఎఫ్ 99 స్థానాలలో విజయం సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టింది. 1977 తర్వాత ఆ రాష్ట్రంలో ఏ పార్టీ లేదా కూటమి వరుసగా రెండుసార్లు విజయం సాధించడం అదే మొదటిసారి. కాగా అసోంలో 126, కేరళంలో 140, పాండిచ్చేరిలో 30 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అసోంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. 2021 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించింది. ప్రచారం ముగుస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన అగ్రనేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తమిళనాడులో ఈ నెల 23న ఒకే విడతలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీలలో రెండు దశలుగా పోలింగ్ జరుగుతుంది. అన్ని రాష్ట్రాలలోనూ వచ్చే నెల 4న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు.

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎంను నమ్మొద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 07 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వాదన, ప్రచారమంతా అబద్ధమనీ, ఆయన పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా ఆమె ఇంగ్లీషులో వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేరళం సీఎం విజయన్ నేతత్వంలోని వామపక్ష ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందనీ, ఆ పాలనను కొనసాగించేలా ఎల్డీఎఫ్‌కు, విజయన్‌కు ఓటు వేయాలని ఆమె కోరారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరేదీ అమలు చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ కేరళం ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో హామీలిచ్చారే తప్ప, ఉద్యోగాలు, రైతులకు బోనస్, వద్ధులకు పింఛన్, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వలేదని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ చరిత్ర అంతా అవినీతి, మోసంతో కూడుకుని ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఏటీఎం సెంటర్‌గా మార్చుకుందనీ, ఇక్కడి అవినీతి సొమ్ముతో రేవంత్‌రెడ్డి కేరళం వస్తున్నారని విమర్శించారు. "స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు బతకాలి. లెఫ్ట్ ప్రభుత్వం కొనసాగాలి. విజయన్ పాలన అద్భుతంగా ఉంది. తెలంగాణ సీఎంను నమ్మొద్దు. ఆయన వాదన, ప్రచారమంతా అబద్ధమే. లెఫ్ట్‌కు, విజయన్ కు ఓటు వేయండి" అని కవిత కేరళం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. త్వరలో తెలంగాణలో నూతన రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్టు ఆమె ప్రకటించారు.

# మా గ్రామాల మీద అంత ప్రేమ ఎందుకు తుమ్మల గారు

- మీ ఆస్తులు ఏమైనా ఉన్నాయా ఇక్కడ.
- భద్రాచలం-చర్ల రోడ్డు పై నూతన రోడ్డు నిర్మించాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్.



**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఏప్రిల్ 7**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ నాడు రాష్ట్ర విభజన సమయంలో ఏకపక్షంగా ఒప్పందం చేసుకొని విలీన మండలాలను పోలవరానికి బలిదానం చేసిన తెలంగాణ నాయకులు నేడు ఏ మొఖం వేసుకొని భద్రాచలంని ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. గత కొంతకాలంగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పురుషోత్తపట్నం, గుండాల,ఎటపాక,పిచ్చుకలపాడు, కన్నయ్యగూడెం, పంచాయతీలు పై ఎనలేని ప్రేమ చూపిస్తూ తెలంగాణలో కలపాలని ఆర్భాటం చేస్తున్న విషయంపై ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరావును ప్రశ్నించారు. విభజన సమయంలో ఇదే పట్టు ఎందుకు పట్టలేదు కేంద్ర ప్రభుత్వంతో అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కంటే మంచి పథకాలే అందుతున్నాయని, కొన్ని కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ ఆంధ్ర ప్రభుత్వాలు చూసినట్లు మా ప్రాంతాలను తెలంగాణ ప్రభుత్వాలు చూసుకోలేవని దయచేసి తెలంగాణలో కలపాలని ఆలోచన మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ఇక్కడ ఏమైనా ఆస్తులు ఉంటే ఆంధ్ర ప్రభుత్వానికి అమ్మేసుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా సూచన చేశారు. అంతగా కాకపోతే భద్రాచలం నీ ఆంధ్రకి ఇచ్చేయండి అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా బాగా చూసుకుంటుందని ఆయన అన్నారు. ప్రత్యేకంగా ఆదివాసులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏమీ చేయలేనప్పటికీ ఉమ్మడిగా ప్రజలందరికీ మంచి సంక్షేమ పథకాలే అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భద్రాచలం నుంచి కన్నయ్య గూడెం వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆయన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ భారీ ఇసుక మాఫియా వాహనాల వల్లనే ఆంధ్ర రోడ్లు పాడైపోతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక ఈ ఐదు పంచాయతీలు కూడా తెలంగాణలో కలిపితే భద్రాచలం చర్ల రోడ్డు మాదిరిగానే ఇక్కడ ప్రజల బతుకులు చిన్నభిన్నమైపోతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేస్తున్న ప్రకటనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణలో కలిసే ఆలోచన ఈ పంచాయతీలో ఆదివాసులకు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరావు వద్దకు వెళ్లి లాబింగ్ చేస్తున్న వారు ఎవరైనా ఉంటే తట్ట బుట్ట సర్దుకుని తెలంగాణకి వెళ్లిపోవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు . కుంజ శీను ఆదివాసి సంక్షేమ.పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

# టెండర్ విధానానికి వ్యతిరేకంగా చేనేత కార్మికుల ధర్నా



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని శాయంపేట చేనేత సహకార సంఘం లో టెక్స్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి వినతి రాష్ట్ర ప్రభుత్వం టెక్స్ విధానాన్ని రద్దు చేసి టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడంపై చేనేత కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ టెండర్ విధానం వల్ల చేనేత రంగం ప్రైవేటీకరణ దిశగా వెళ్లి, సంప్రదాయ కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం అమలులోకి తీసుకురావాలని భావిస్తున్న టెండర్ విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులు,సంస్థలు వస్త్రాల కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని,దీనివల్ల చిన్నతరహా చేనేత కార్మికులు పోటీ చేయలేక తీవ్ర నష్టపోతారని కార్మికులు పేర్కొన్నారు. ఈ విధానం అమలైతే చేనేత పద్మశాలి కార్మికులు పనిలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో చేనేత కార్మికులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న టెక్స్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. టెక్స్ విధానం ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి లభించిందని, వారి జీవనోపాధి స్థిరంగా కొనసాగిందని వారు గుర్తుచేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారికి చేతినిండా పని కల్పించే విధానాలను అమలు చేయాలని వారు కోరారు.చేనేత రంగాన్ని కాపాడాలంటే టెక్స్ విధానాన్ని కొనసాగించడం అత్యవసరమని బాసని బాలకృష్ణ అఖిలభారత పద్మశాలి జిల్లా ప్రచార కార్యదర్శి అన్నారు

# విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్ర తనిఖీలు

- అశ్వరావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ పర్యటన






**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 07):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం రోజు విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి వాటి నాణ్యతను సమీక్షించారు. డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, నిల్వ ఉంచిన బెల్లం నాణ్యతపై సందేహం వ్యక్తం చేస్తూ, సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చింతపండు, కూరగాయల నాణ్యతను కూడా పరిశీలించి ఎల్లప్పుడూ తాజా, నాణ్యమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని ముందుగా పూర్తిగా పరిశీలించిన తర్వాతే అందించాలని, ఇందుకు 8,9,10వ తరగతి విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. తరగతి గదిలో 6వ, 7వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, చికెన్ ఎన్ని సార్లు పెడుతున్నారు. ఆహార నాణ్యత, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయంపై సిబ్బందిని ప్రశ్నించారు. గ్యాస్ సరఫరా, వంటశాల నిర్వహణ, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. జిల్లాలో మెనూ పాటించని పరిస్థితులు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

అనంతరం అశ్వరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్ విభాగం, వార్డులు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కొరత ఉంటే వెంటనే ఇండెంట్ చేయాలని సూచించారు. ఆరోగ్య శ్రీ సేవల విభాగాన్ని పరిశీలించి, అర్హులైన ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్, ఎక్స్-రే విభాగాలను పరిశీలించిన సందర్భంగా సేవల్లో ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ టెక్నీషియన్‌ల కొరత ఉన్నట్లు తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఇన్ పేషెంట్ వార్డుల్లో రోగులకు అందించే ఆహారాన్ని పరిశీలించి,ఆహారం తయారు చేసే ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతి రోగికి ఆహారం కోసం ఎంత నిధులు చెల్లిస్తున్నారని కాంట్రాక్టర్ను అడగగా 80 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెల్లించే నిధులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందించాల్సిన పోషకాహారంలో అరటిపండ్లు, గుడ్లు కనిపించకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే పేదవారికి ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం కోసమే ప్రభుత్వం ఈ భోజనాన్ని అందిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి రోగికి నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అన్నారు. వైద్యశాఖ అధికారులు రోగులకు అందించే ఆహారం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, స్థలం విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట తహసీల్దార్ కిషోర్, ఎంపీడీవో అప్పారావు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఆర్ఎంఓ మౌనిక, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చౌడేపల్లిలో విషాదం




**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 7** మండలంలోని పొదలపల్లి గ్రామ సమీపంలో జరిగిన విషాద ఘటనలో ఓ వ్యక్తి ఈతకు వెళ్లి మునిగి మృతి చెందాడు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... చారాల పంచాయతీ ఓదులపేటకు చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డి (37) తిరుపతిలో తన భార్యతో కలిసి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గంగ జాతర సందర్భంగా తన పెద్దమ్మ ఇంటికి రావడంతో, మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి చిట్టిరెడ్డిపల్లి చెరువు పరిధిలోని వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లాడు.ఈత కొడుతున్న సమయంలో అకస్మాత్తుగా నీటిలో మునిగిపోవడంతో అక్కడ ఉన్న స్నేహితులు వెంటనే బావిలోకి దూకి వెతికినా ఫలితం లేకపోయింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. చౌడేపల్లి ఎస్సై చిన్నరెడ్డప్ప సమాచారం అందుకున్న వెంటనే పుంగనూరు అగ్నిమాపక కేంద్రానికి తెలియజేశారు.సమాచారం అందుకున్న వెంటనే ఇన్‌చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. సురేష్ బాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని రోప్స్, లైఫ్ బాయ్, పాతాళ భైరవి వంటి పరికరాలను వినియోగించి దాదాపు అరగంటపాటు శ్రమించి మునిగిపోయిన చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సమాచారం తెలిసిన వెంటనే పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ప్రమాదంలో పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది కె. సురేష్ బాబు, ఇ. సుబ్రమణ్యం, ఎం. లోకేష్ రెడ్డి, ఎస్.ఆర్.వి. ప్రకాష్, పి. ఆనంద తదితరులు పాల్గొన్నారు.ఈతకు వెళ్లి మునిగిపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

# నూతన రేషన్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**ప్రజావాణి శాయంపేట:** మండలంలోని మాందారి పేట గ్రామంలో బడిగే అశోక్ గారికి చెందిన నూతన రేషన్ షాపును ప్రారంభించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సమయానికి, పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో రేషన్ దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజలకు సులభంగా సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కొత్త రేషన్ షాప్ ద్వారా మాందారి పేట గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ ,శాయంపేట మండలం ఎమ్మార్వో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణులకు, బాలింతలకు పాలు గుడ్లు అంగన్వాడి టీచర్ సునీత



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 07:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని చిన్న గుల్ల గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, పాలు, గుడ్లు, పౌష్టిహాకారాన్ని అంగన్వాడి టీచర్ సునీత పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సునీత మాట్లాడుతూ..... గర్భిణులు పౌష్టికారాన్ని తీసుకోవాలనిఅన్నారు. పిల్లలకు కొలతల ప్రకారం ఎత్తును బరువును చూడడం జరిగింది అని అన్నారు. అలాగే ప్రతిరోజు మంచి ఆహారాన్ని తినిపిస్తుందమని ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారిని కలిసిన అంబేద్కర్ ఉత్సవ కమిటీ




**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని రైతు వేదిక పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సానుకూలంగా స్పందించడం జరిగింది ఎమ్మెల్యే అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది వెంటనే అధికారులకు భవన నిర్మాణం కోసం సూచనలు ఇస్తానని ఈ సందర్భంగా అన్నారు ఎమ్మెల్యే గారి సానుకూల స్పందన పట్ల అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు అనంతరం శాయంపేట తాసిల్దారు కార్యాలయంలో వినతిపత్రం ఆర్టిఓ నారాయణ గారికి ఇవ్వడం జరిగింది వారు తక్షణమే ప్రపోజల్ పంపిస్తామని త్వరలో స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరపల్లి క్రాంతి కుమార్, కార్యదర్శి మొగ్గం సుమన్, ఉపాధ్యక్షులు మారపల్లి సుధాకర్ కోశాధికారి మారపల్లి విజయ్ కుమార్ గౌరవ సభ్యులు అరికిల్ల దేవయ్య మరపల్లి రవీందర్ (బుజ్జన్న) తదితరులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ ఆలయానికి బూర్గుల జయలక్ష్మి లక్ష రూపాయలు విరాళం అందజేత



**నస్రుల్లాబాద్ ఏప్రిల్ 7 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాని అభివృద్ధికి బురుగుల జయలక్ష్మి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు ఈ ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, అధ్యక్షులు శాల్వాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం



**ప్రజావాణి ఏప్రిల్ :7 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**జిల్లా రవాణా అధికారి (డిటిఓ ) జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బొర్లం( టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ ఐ) బాలికల పాఠశాల నందు రోడ్డు భద్రత మరియు మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ మధుకర్ గారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. అలాగే వారు మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళ మృతికి కారణమైన కారు డ్రైవర్ కు జైలు శిక్ష:



కొత్తగూడెం/మన ప్రజావాణి (ఏప్రిల్ 07): మహిళ మృతికి కారణమైన కార్ డ్రైవర్ కు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం రోజు తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురంకు చెందిన నివాసి నాచబోయిన ప్రశాంతు జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో 22 ఏప్రిల్ 2016న ఇచ్చిన తన ఫిర్యాదులో వారి ఇంట్లో వారి తల్లిదండ్రులు నాచబోయిన వెంకన్న, లలిత లు 21 ఏప్రిల్ 2016 రాత్రి నిద్రించుచుండగా మహీంద్రా కారు టీఎస్ 04 ఇజే 999 పాల్వంచకు చెందిన నందిగామ పవన్ కుమార్ తన కారును అతివేగంగా జాగ్రత్తగా ఇంట్లోకి డాష్ ఇవ్వగా తన తల్లి నాచబోయిన లలిత తీవ్ర గాయాలు, ఎక్కడికక్కడే మృతి చెందిందని, అంతకముందు 100 గజాల దూరంలో ఉన్న మాచినపేటకు చెందిన లాకావత్ సాయికుమార్, బోడా అశోక్ కుమార్ లు మోటార్ సైకిల్ నెంబరు ఏపీ24ఏఎల్1262నుకు డ్యాస్ ఇవ్వగా, వారిద్దరికీ తీవ్ర గాయాలు అయినవని ఫిర్యాదులో పేర్కొనగా, అప్పటి హెడ్ కానిస్టేబుల్ కె.రామదాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ దర్యాప్తు అనంతరం కోర్టులో చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. విచారణ అనంతరం కారును డ్రైవ్ చేసిన నందిగామ పవన్ కుమార్ కు ఒక సంవత్సరం, 6 నెలల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏపిపి బి.విశ్వశాంతి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి. రాఘవయ్య ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసిపి ఉపేందర్ రావులు సహకరించారు.

# మిల్లర్ల -- దళారీల దోపిడీకి గురవుతున్న రైతులు

- ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు దోపిడీకి గురవుతుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- రాష్ట్రంలో నేటికీ ఎక్కడా కనిపించని ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 7:నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఎండనక వాననక రేయింబవళ్ళు కష్టపడి పంట పండించి మిల్లర్ల దగ్గరకి దాన్యం అమ్ముకోవడం కోసం రైతులు వెళ్తే,ధాన్యం కొనుగోలు చేయకపోగా వారిని బిచ్చగాళ్ల కంటే హీనంగా హీనంగా చూస్తూ, ఇక్కడ నుండి వెళ్ళమని కసురుకుంటున్నారని, వారికి నచ్చిన విధంగా రోజుకో ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి గానీ, ప్రభుత్వ అధికారులకు కానీ, ఏమీ పట్టనట్లుగా,చోద్యం చూస్తున్నారు తప్ప, రైతులకు అండగా నిలవడం లేదని ఇది చాలా దుర్మార్గం అని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.
ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈ



వేసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక రకాల తెగులు వచ్చినాకూడా ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులను తెచ్చుకొని తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంట పండించి అమ్ముకొనటానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీ చేస్తున్నారే తప్ప గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని ఆయన అన్నారు.మిల్లర్లు ఒకే ధాన్యాన్ని రోజుకో ధర నిర్ణయిస్తూ కొనుగోలు చేస్తుంటే ఈ అధికారులు కానీ ప్రభుత్వం గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని,రైతులు దోపిడీకి గురవుతున్నా కూడా,ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలోనే రైతులు గుర్తుకొస్తున్నారు తప్ప,ఎన్నికలలో రైతులతో ఓట్లు వేయించుకొని, ఆ తర్వాత రైతులను మర్చిపోవడం పరిపాటి మారిందదని ఆయన అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం గాని రైతు ఏడ్చిన రాజ్యం గాని బాగుపడ్డ దాఖలాలు ఈ ప్రపంచంలో లేవని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని ఆయన అన్నారు. తమది రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎప్పటికైనా కళ్ళు తెరిచి రైతులు దోపిడీకి గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికే రైతులు దోపిడీకి నిరసనగా రోడ్లమీదకి వచ్చి ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నారని, ఈ దోపిడీ ఇదే విదంగా ఉంటే రైతులు ప్రతి రోజు రోడ్లమీదకి వస్తారని ఇది ప్రభుత్వానికి తలనొప్పిగామారుతుందని ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గుర్తించి తగిన చర్యలు తీసుకొని రైతులను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, పోకల నరసింహారావు, గోధుముల ఈశ్వర చారి,షేక్ నబిసాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య,షేక్ పీరిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక శాఖ గోదావరిఖని ఉద్యోగ అవకాశాలు

ప్రజావాణి// గోదావరిఖని గోదావరిఖని: తెలంగాణ రాష్ట్రంలోని టామ్‌కామ్ (ఇూవీజూవీ) సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణ కార్మికులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కార్మిక శాఖ అధికారులు తెలిపారు. సుమారు 10,000 మంది నిర్మాణ కార్మికులకు మరియు 1,000 మంది వారీ హెల్పర్లకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అర్హతలు:నైపుణ్య కార్మికులు 35 సంవత్సరాల లోపు ఉండాలి. కనీసం 8వ తరగతి చదివి ఉండాలి. అలాగే అరబిక్ లేదా ఇబ్రూ భాషల్లో ప్రాథమిక అవగాహన ఉండటం అభ్యర్థులకు ప్రయోజనకరం.అనుభవం లేని కార్మికులు 18--30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం 8వ తరగతి చదివి ఉండాలి.
ప్రాధాన్యత:ప్లంబింగ్, కార్పెంటర్, వెల్డర్, రాడ్ బెండర్ వంటి నిర్మాణ రంగ నైపుణ్యాలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారు.
వేతనం:అర్హులైన అభ్యర్థులకు విదేశాల్లో పని చేసే అవకాశం ఉండగా, నివాసం, ఆహారం, ఫోన్ నంబర్ వంటి సౌకర్యాలతో మంచి వేతనం అందిస్తారని తెలిపారు.వివరాలకు: 6281599140

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 07): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే, ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్





స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహణ

మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా ఏప్రిల్ 7: కురబలకోట మండలంలోని ఎం.జే.పి. గురుకుల పాఠశాలలో మంగళవారం తాగునీటి నాణ్యతను పరీక్షించారు. విద్యార్థులు త్రాగే ఆర్ఓ (మినరల్) వాటర్‌తో పాటు వంటకు, ఇతర అవసరాలకు ఉపయోగించే బోర్ వాటర్‌ను పరీక్షించడం జరిగింది.నిర్వహించిన పరీక్షల్లో ఆర్ఓ వాటర్‌లో టిడిఎస్ 28 పీపీఎం ఉండగా, ఇది అనుమతించిన 0--150 పీపీఎం పరిమితిలోనే ఉందని అధికారులు తెలిపారు. బోర్ వాటర్‌లో టిడిఎస్ 680 పీపీఎం నమోదై, ఇది 300--1000 పీపీఎం ప్రమాణాలకు అనుగుణంగా ఉందని వెల్లడించారు.అలాగే పిహెచ్ విలువలు పరిశీలించగా, ఆర్ఓ వాటర్‌కు పిహెచ్ 6గా ఉండి 5.0--7.5 మధ్యలో ఉండగా, బోర్ వాటర్‌కు పిహెచ్ 9గా ఉండి 7.5--9.5 ప్రమాణాల్లోనే ఉన్నట్లు తేలింది.ఈ పరీక్షల ఆధారంగా పాఠశాలలో ఉపయోగిస్తున్న ఆర్ఓ నీరు మరియు బోర్ నీరు తాగడానికి, వంటకు సురక్షితమని అధికారులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# గౌతమ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేడుక

- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డులు, మెడల్స్ పంపిణీ

నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 7:2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లిలోని గౌతమ్ పాఠశాలలో వార్షిక పురస్కారాలను అత్యంత వైభవంగా ప్రదానం చేశారు. వివిధ విద్యా విభాగాల్లో మరియు సబ్జెక్టుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. పాఠశాల స్థాయి క్లాస్ టాపర్స్‌తో పాటు ఐఐటి, కంప్యూటర్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ వంటి విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా షీల్డులు,




మెడల్స్, మెరిట్ సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు గెల్లా జగన్ మోహన్ రావు, సన్‌సాఫ్ట్ కంప్యూటర్ ఎండీ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, సాంకేతికతపై పట్టు సాధించినప్పుడే అద్భుతమైన అవకాశాలు అందుకోవచ్చని సూచించారు.పాఠశాల వ్యవస్థాపకుడు కనపర్తి నాగేంద్ర రావు, కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వర రావు, ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వర రావు ప్రసంగిస్తూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకే ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల విజయాన్ని అభినందించారు.

# ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన

- ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు





జమ్మికుంట ఏప్రిల్ 7 (ప్రజావాణి) కరీంనగర్. జిల్లా జమ్మికుంట ఇల్లంతకుంట మండలం గ్రామంశ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భం గా దాదాపు 13 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు భక్తులకు సహకరించినటువంటి జమ్మికుంట కాటన్ మిల్లర్స్ పారాబోయిల్డ్ రైస్ మిల్లర్స్ రా రైస్ మిల్లర్స్ అన్నదాన కార్యక్రమంఅన్ని శాఖల అధికారులకు జిల్లా యంత్రాంగానికిపోలీస్ శాఖ ఆర్ అండ్ బి ఆరోగ్యశాఖ ఆర్ టి సి యాజమాన్యం రెవెన్యూ శాఖ 108,మున్సిపాలిటీ అధికారులు పారిశుద్ధ కార్మికులు 18గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది దేవస్థానం అధికారులుఅర్చకులు సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి కృతజ్ఞతలు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ వారికి వారి కుటుంబానికి ఆ సీతారామచంద్ర స్వామి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మా పాలకవర్గం తరపున కోరుకుంటున్నాంఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు ధర్మకర్తలు గోలి కిరణ్ గోడిశాల పరమేష్ కారింగుల రాజేందర్ సింగిరెడ్డి గోపాల్ కురిమిండ్ల చిరంజీవిఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి 24 గంటల దీక్ష లో ఎమ్మెల్యే

- డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా పోరాటం ఉధృతి నిరాహార దీక్షలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్

జమ్మికుంట ఏప్రిల్ 7 (ప్రజావాణి):హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమం మరింత ఉధృతమైందిఈరోజు నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్షలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం అమరవీరులను స్మరించుకుని నిరాహార దీక్షలో కూర్చున్నారుప్రజల ఆరోగ్యం భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసనకు విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు యువత మహిళలు దీక్షా స్థలాన్ని నింపివేసి ఉద్యమానికి తమ సంపూర్ణమద్దతుతెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జేఏసీ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే





పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూప్రజల అభిప్రాయాలను



పట్టించుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజలపై అన్యాయం అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వంవెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్.చేశారుఅవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల తరపున చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారుప్రజల ఐక్యతతో ఈ ఉద్యమం విజయవంతం అవుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని జేఏసీ నాయకులు కోరారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలుప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# హరీష్ రావు సహా నేతల అరెస్ట్‌పై ఆగ్రహం...

- ప్రశ్నిస్తే అరెస్ట్ లు చేస్తారా...?
- ప్రజా పాలన పేరు తో దారుణాలు చేస్తారా..?
- వెంటనే విడుదల చేయాలని
- కంచర్ల రవి గౌడ్ డిమాండ్.




ప్రజావాణి /రాజన్న సిరిసిల్ల :రైతులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వెళు_న్న నాయకులను అడ్డుకోవడం దారుణమని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా ఇంద్రమ్మ పాలన...? ఇదేనా ప్రజా పాలన...? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల కష్టాలను వినడానికి వెళ్లే నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వం రైతుల సమస్యలపై ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా చూపుతోందన్నారు. ప్రజల తరఫున మాట్లాడే నాయకులను అరెస్టులతో భయపెట్టాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన మండిపడ్డారు. వెంటనే హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ శ్రీనివాస్ శేఖర్ నవీన్ వంశీ ఎండి జమీర్ రాజు నరేష్

# అంబేద్కర్ 135వ జయంతి వాల్ పోస్టర్ను ఆవిష్కరణ

- బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
- హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్.ప్రభు









జమ్మికుంట ఏప్రిల్ 7 (ప్రజావాణి):బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించిందిఅందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న సాయంత్రం బి.ఎస్.పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారుమంగళ వారం జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ను విడుదల చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్చార్జ్ దొడ్డే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్.బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వేల్పుల మల్లేష్ జమ్మికుంట మండల అధ్యక్షులు దాసరపు మహేందర్, బీసీ సంఘాల సమన్వయ కమిటి హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల మల్లయ్య యాదవ్.సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్ గంగారపు ప్రశాంత్అంబాల అంజి గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మూల్యాంకన కేంద్రం ఎదుట మెరుపు ధర్నా

- ఉపాధ్యాయుల ఆగ్రహం.





రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజావాణి :ఎస్ఎస్సీ స్పాట్ మూల్యాంకన భత్యాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీటీ జేఏసీ, యూఎస్పిసి, జాక్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెరుపు ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్సీ స్పాట్ మూల్యాంకన కేంద్రం (నిర్మల పాఠశాల, నాంపల్లి) వద్ద ఈ నిరసన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్న భోజన విరామ సమయంలో 60కి పైగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఒకచోట చేరి ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వ తీరును ఘాటుగా విమర్శించారు. 2025 మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్ సి స్పాట్ మూల్యాంకన రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2024 అక్టోబర్‌లో జరిగిన కుల గణనకు సంబంధించిన రెమ్యూనరేషన్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటం దురదృష్టకరమని అన్నారు. గత 7 సంవత్సరాలుగా ఎస్ఎస్ సి స్పాట్ భత్యాలు పెంచకపోవడం అన్యాయమని, ఇదే సమయంలో ఇంటర్ భత్యాలు రెండు సార్లు పెంచిన విషయాన్ని ప్రస్తావిస్తూ కనీసం 50శాతం పెంపు చేయాలని గట్టిగా కోరారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ ఎస్ సి స్పాట్ మూల్యాంకనానికి సంబంధించిన భత్యాలు ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించాలని హెచ్చరించారు. ఈ డిమాండ్లను తెలియజేస్తూ మూడు జేఏసీల ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి క్యాంప్ అధికారికి ప్రాతినిధ్య పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎడ్ల కిషన్, బోయనగారి నారాయణ, గుండమనేని మహేందర్ రావు, జంగిటి రాజు, అవురం సుధాకర్ రెడ్డి, వంగ తిరుపతి, వికృతి అంజయ్య, రేవోజు సదానందం, మొగిలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బాధ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు భారీ సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేశారు. డిమాండ్లు వెంటనే నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరించాయి.

# నా రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ నా రాజధాని అమరావతి




ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఏప్రిల్ 7:పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఏటపాక మండలం నందిగామ గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టి కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి గారి ఆదేశాల మేరకు ఏటపాక మండల తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు పునుగుపాటి స్రవంతి గారి ఆధ్వర్యంలో అమరావతికి చట్టబద్ధత లభించడంపై రంపచోడవరం నియోజవర్గం లో ఇంటింటా సంబరాలు నిర్వహించారు అమరావతికి మద్దతుగా వేసిన రంగవల్లులు వేసి అమరావతికి జై కొట్టారు అమరావతి వర్ధిల్లాలంటూ నినాదించారు రంగుల హోలీ ఆడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ కు శ్వాసత రాజధాని అమరావతి అంటూ జేజేలు పలికారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్రవంతి గారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షలు కూటమి ప్రభుత్వం రాకతో నెరవేరిందని అమరావతి రాజధానిగా చట్టబద్ధత లభించడం శుభ పరిమాణమని అందుకే ఊరువాడ అని తేడా లేకుండా ఇంటింటా అమరావతి సంబరాలు చేసుకుంటున్నారు అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతుల కోరిక నెరవేరిందని భవిష్యత్తులో ఎవరూ మార్చలేని విధంగా చట్టబద్ధత లభించడం శుభ సందర్భంలో రంపచోడవరం నియోజకవర్గం మరియు ఏటపాక మండల తరపున ప్రధానమంత్రి మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ .కళ్యాణ్ గారికి విద్య మరియు ఐటి మంత్రివర్యులు నారా లోకేష్ గారికి రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీష భాస్కర్ గారికి తెలుగు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు అమరావతి ఏకైక రాజధాని కావాలని తపించిన ప్రతి హృదయానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యశోద, శారద, రాణి, అలివేలు, వరలక్ష్మి, శ్రీలత,సాహితీ, హేమ, పిచ్చమ్మ, సాయి, నందిని, రిషిత, తదితరులు పాల్గొన్నారు

# బీసీల పట్ల నిర్లక్ష్యం వద్దు.. సంక్షేమానికి చిత్తశుద్ధి కావాలి

- జనగణనలో బీసీ లెక్కింపు తప్పనిసరి.
- బీసీ బిల్లుల ఆమోదం తర్వాతే.
- ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్.



ప్రజావాణి /రాజన్న సిరిసిల్ల :రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ విమర్శించారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో ప్రభుత్వాలు సరైన స్పందన ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జనగణనలో బీసీ లెక్కింపు తప్పనిసరి.

జనగణనలో బీసీ కుటుంబాల లెక్కింపు కోసం ప్రత్యేక కాలమ్ లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు కులాల జనాభా డేటా అవసరమని కోర్టులు చెబుతున్న నేపథ్యంలో, 34వ కాలమ్ చేర్చి బీసీ కుటుంబాలను లెక్కించాలని కేంద్రాన్ని కోరారు.

బీసీ బిల్లులు ఆమోదం తర్వాతే...

పునర్విభజన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ముందుగా బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించాకే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నరేందర్ సూచించారు. అలాగే మహిళలకు 33శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16.5శాతం సబ్ కోటా ఇవ్వాలని, కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# 9 సంవత్సరాల భూ సమస్యకు పరిష్కారం

- బెజ్జంకి తహసిల్దార్ శ్రీకాంత్‌కు బాధితుల కృతజ్ఞతలు





బెజ్జంకి, ఏప్రిల్ 7(ప్రజావాణి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లెపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని గూడెం గ్రామంలో సర్వేనంబర్ 177,178,179.180, 184, 237,235,91,121,187,229, 231, 232,, 174 ,384,391 లో 63-18 ఎకరాలు గత 9 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యకు తహసిల్దార్ శ్రీకాంత్ శాశ్వత పరిష్కారం చూపారు. ఎల్పిఎస్ కింద ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూములపై మ్యుటేషన్ సర్వే ఆలస్యమవడంతో బాధితులు ఎన్నో సంవత్సరాలు అధికారులను ఆశ్రయించారు.కోర్టు తీర్పులు, ఉన్నతాధికారుల సూచనల మేరకు తహసిల్దార్ శ్రీకాంత్ తక్కువ సమయంలోనే రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తహసిల్దార్‌తో పాటు గిర్దవర్, సర్వేయర్లు మరియు ఇతర అధికారులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సంఘాల నాయకులు ఈ పరిష్కారంపై సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులను అభినందించారుఈ కార్యక్రమంలో ఆర్.టి ప్రచార కమిటీ చైర్మన్ అండ్ ఫౌండర్ రాసూరు మల్లికార్జున్,మాజీ సర్పంచ్ మాంకాల బాలయ్య, రాకం రాజు,మోదుగుపల్లి రాజు,కొంపల్లి రాజు, మాంకాల బాబు మంకాల భూపేందర్ ఉప్పులేటి శ్రీనివాస్ మెరుగు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి గ్రామ 5గురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరిక



బెజ్జంకి,ఏప్రిల్ 7(ప్రజావాణి ):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన 5 మంది వార్డు సభ్యులు మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు సభ్యులు ముత్త బీరయ్య, దయ్యాల ఐలవ్వ,ఐలయ్య, ఏనుగుల అనిత,అశోక్, నల్లగొండ రాములు, జనగం లక్ష్మి ఒ లక్ష్మయ్యలకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ,తోటపల్లి గ్రామ అభివృద్ధి దృష్ట్యా తాము ఐదుగురం కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల ఐలేష్, బైర సంతోష్, గుంటి అంజి, గుంటి అశోక్,గుంటి ఓదెయ్య, ఒగ్గు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఎమ్మార్వో ఆఫీస్ లో దుర్గంధపు వాసన.



మంథని. మన ప్రజావాణి. మంథనిలో ఎస్సీ బీసీ బాలుర హాస్టల్లో ఉండే తాత్కాలిక ఎమ్మార్వో ఆఫీస్ బాత్రూంలో నుండి చాలా దుర్వాసన వస్తుందని ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చే ప్రజలు అంటున్నారు ఎమ్మార్వో కోసం వచ్చి చాలా సమయం అవుతుందని గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని అంటున్నారు చెడు వాసనతో చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని అంటున్నారు హాస్టల్ లో ఉండే పిల్లలు ఉదయం లేచి బాత్రూం కి వెళ్లాలంటే చెడు వాసనతో చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని అంటున్నారు ఈ వాసనతో మాకు రోగాలు వచ్చే పరిస్థితి ఉందని పిల్లలు అంటున్నారు కనీసం వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ కూడా వేయడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి బాత్రూంలో నుండి వాసన రాకుండా హాస్టల్లో ఉండే పిల్లల కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు

# మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన


- తుంగపాడు బంధం లిఫ్ట్ ఇరిగేషన్ నూతన చైర్మన్ అల్లం నాగరాజు






ప్రజా వాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 07:దామరచర్ల మండలం వీర్లపాలెం , గ్రామం , అడవిదేవులపల్లి గ్రామం, ముది మాణిక్యం గ్రామంకింద ఉన్నటువంటి తుంగపాడు బంధం లిఫ్ట్ ఇరిగేషన్ నూతన చైర్మెన్ అల్లం నాగరాజు యాదవ్ మాజీ సీయల్ పి నేత కుందూరు జానారెడ్డి వారి నివాసంలో లో వీర్లపాలెం గ్రామస్తులతో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కరకగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు చిరు సన్మానం





ప్రజా వాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 7:పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ పదవులు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పాలకవర్గ సభ్యులకు గ్రామపంచాయతీ సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. వారు చేసిన గ్రామపంచాయతీ గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులు చిరు సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి దు సాల్వతో సత్కరించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ నూప.వెంకన్న బాబు మడకం. పున్నమ్మ. సోడి లక్ష్మి కరక వెంకయ్య కొమరం బజార్ . వార్డ్ మెంబర్స్. మాజీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కరక సతీష్ కరక పవన్ కుమార్ వార్డ్ మెంబర్ (బిజెపి మండల అధ్యక్షులు) గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కరక సాంబయ్య. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులుహాజరయ్యారు

# రైతుల కోసం కొట్లాడ్తే అరెస్టుల..

● పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్ 07:**ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద రైతుల భూములను తీసుకునే కుట్ర చేస్తున్న నేపథ్యంలో,కళావూర్,రాపోలు రైతులను పరామర్శించడానికి వారికి అండగా ఉంటాం అని తెలపడానికి తెలంగాణ మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు వస్తున నేపథ్యంలో,మాజీ మంత్రులు హరీష్ రావు ని సబితా ఇంద్రారెడ్డి గారిని హౌస్ అరెస్ట్ చేయడం వికారాబాద్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడ పడితే అక్కడ అరెస్టుల పర్వం చేసిన ప్రభుత్వానికి,పోలీసులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుక ఉండొద్ద అని,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రశ్నించారు.రైతుల పక్షాన పోరాటని సిద్ధంగా ఉంటాం అని,నోటిఫికేషన్ రద్దు చేసే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తో కలిసి దారూర్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వెల్లడించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి..

# తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి అవార్డులు అందుకున్న ఖమ్మం జిల్లా వైద్యులు

● విశిష్ట సేవకు దక్కిన సత్కారం







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విశిష్ట సేవలు అందించినందుకు డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి డా. ఎన్. కిరణ్ కుమార్, డా. బి. శివరామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరు డా. రామ్ శరణ్ లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజా నరసింహా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చౌంతు, టీవీవీపీ కమీషనర్ డా. అజయ్ కుమార్ ల చేతులమీదుగా అవార్డుతోపాటు సత్కారం పొందారు.

# ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య... చికిత్స పొందుతూ మృతి



**బెజ్జంకి, ఏప్రిల్ 7(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామానికి చెందిన జనగాం పోచయ్య (47) అనే రైతు ఆర్థిక - వ్యక్తిగత సమస్యలతో మానసిక ఆందోళనకు గురై 03-04-2026న ఇంటిలో వ్యవసాయానికి ఉపయోగించే పురుగుమందు సేవించాడు.తీవ్ర అస్వస్థతకు గురైన అతనిని కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ 07-04-2026 ఉదయం 06:26 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడు ఎస్సీ (మాదిగ) వర్గానికి చెందినవాడు,అతని తండ్రి పేరు లింగయ్య.ఈ ఘటనపై మృతుని భార్య జనగాం లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు బెజ్జంకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కుటుంబ సభ్యులు మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని తెలిపారు.

# జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు జమ్మికుంట వాసిపాతకాల ప్రశాంత్ ఎంపిక



**జమ్మికుంట ఏప్రిల్ 7( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణం కేశవపురం 15వ వార్డుకి చెందిన పాతకాల ప్రశాంత్ జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఏప్రిల్ 8 నుండి 12 వరకు ఒడిశా రాష్ట్రంలోని కటక్ నగరంలో నిర్వహించనున్న ఫస్ట్ ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆయన పాల్గొననున్నారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ పి ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ 2012 సంవత్సరం నుంచి అథ్లెటిక్స్‌లో పాల్గొంటూ రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. క్రీడల్లో తన ప్రతిభను కొనసాగిస్తూ రోయింగ్‌లోనూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషంఈ సందర్భంగా గ్రామ ప్రజలు క్రీడాభిమానులు ప్రశాంత్‌కు అభినందనలు తెలుపుతూ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# న్యూ లక్ష్మీపురంలో చలివేంద్రం ప్రారంభం: దాహార్తిని తీర్చేందుకు అధికారుల చొరవ



**ముదిగొండ ఏప్రిల్ 7 ప్రజావాణి:**వేసవి కాలాన్ని పురస్కరించుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఎంపీడీఓ (పూణా) భాస్కర్ రావు, ఎంపీఓ (పూణా) వాల్మీకి కిషోర్,సర్పంచ్ సలీమా ఖాసీం బాబు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో బాటసారులు, కూలీలు మరియు సామాన్య ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) విజయ్ రాజు, ఏఈపిఆర్ అప్పారావు, ఉప సర్పంచ్ రమాదేవి పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన కనీస వసతుల కల్పనలో పంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేగల సురేష్, వార్డు మెంబర్లు మహ్మద్ నజీర్,కన్నోజు ఉపేంద్ర చారి,కామిశెట్టి సతీష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస పట్టణములో బంగారము షాపులో పట్టపగలే దొంగలు పడ్డారు

- తామంతా జి ఆఫీసర్లమే?
- సినీ పక్కెలో భారీస్థాయిలో గోల్డ్ చోరీ జరిగింది.
- కోట్లరూపాయలు వ్యయము చేసే బంగారు దొంగతనం జరిగింది.
- బంగారు షాపులోకి దూరారు..
- యజమాని చేతులకి బేడీలు వేసారు..











**పలాస ప్రజావాణి ప్రతినిధి:**శ్రీకాకుళం జిల్లా పలాస కు ఎంతో పేరు ఉన్న పలాస పట్టణములో పోలీస్ అధికారులు పర్యవేక్షణ జరుగుతుంది.అలాగే మున్సిపాలిటీలో కొత్తగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సంగతి అందరికీ తెలిసే లోపే ఇక్కడ పలాసలో కొత్త రకంగా బంగారము దోపిడి బారీగా జరిగింది.. షాపు యజమాని చేతులకి బేడీలు వేసారు. తామంతా పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన వారమని చెప్పి షాపు లోకి దూరారూ.. అందిన కాడికి షాపులో ఉన్న బంగారము దోపిడి చేసి పరారయ్యారు. ఇదంతా పట్టపగలే జరిగింది.. సమాచారము అందుకున్న కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. పోలీస్ జాగిలాలుతో బంగారం దొంగలను పట్టుకొనే ప్రయత్నము చేస్తున్నారు. ఇక్కడ జరిగిన దొంగ తనాన్ని ఉన్నత అదికారులకు పిర్యాదు చేశారు.దీంతో జిల్లా క్రైమ్ ఏ ఎస్పీ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.ఈమేరకు ఆయన మాట్లాడుతూ బంగార దొంగలను పట్టుకునేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు.

ప్రశాంత.పలాసలో అశాంతి వాతావరణం..

ప్రస్తుతం యుద్ధం పేరుతో పెరిగిన నిత్యావసర సరుకులు, గ్యాస్ అందక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి అదును చూసుకొని కొత్త రకము పద్ధతిలో బంగార దొంగతనము జరిగింది. దీంతో ఒక్కసారిగా అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రులు గస్తీ చేస్తున్న పోలీస్

శాఖకు సవాల్ గా బంగార దొంగ తనం జరిగింది.

దొంగలు బంగారం గొలుసులు బైక్ పై వచ్చి దొంగ తనాలు చేస్తే వారిని పట్టుకునేందుకు అన్ని విధాలుగా కృషి చేసిన పోలీస్ లకు మంగళ వారం కొత్తరకంగా బంగారము దోపిడి బారీగా జరిగింది.. పట్టపగలే అనుమానేమే రాకుండా పోలీస్ శాఖకు చెందిన వారమని బంగారం షాపులోకి దూరి షాపు యజమాని చేతులకి బేడీలు వేసారు..ఇదంతా పట్టపగలే జరిగింది.యజమాని చేతులకి బేడీలు వేసే సమయంలో ఆయన తీరు పై అనుమానాలు ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# రూరల్ సీఐ రాజుకు కృతజ్ఞతలు తెలిపిన షాపుల యజమానులు

- ఖమ్మం ప్రెస్ క్లబ్ నాయకులు అందించిన వినతి పత్రంతో పరిష్కారం
- హర్షం వ్యక్తం చేస్తున్న షాపుల యజమానులు స్థానికులు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఎన్నో సంవత్సరాలుగా ట్రాఫిక్ కు షాపులయజమానులకు ఇబ్బందిగా మారిన సమస్యపై ఖమ్మం రూరల్ సిఐ రాజు అందిన వినతిపత్రం మేరకు ప్రత్యేక చొరవ తీసుకొని షాపుల కు ట్రాఫిక్ ఆటంకాలను తొలగిం చటం తో యజమానులు షాపుల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ నాయకులు చేసిన సూచన లు వినతిపత్రంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు స్పందించి పోలీస్ మున్సి పల్ సిబ్బంది సమన్వయంతో ఓ టీమ్ గా ఏర్పడి షాపుల యజ మానులకు న్యాయం చేసే విధంగా ట్రాఫిక్లేకుండా.ఏటువంటి అంతరాయం లేకుండా అడ్డుగా ఉన్న షాపులను టౌన్ ప్లానింగ్ అధికారి సతీష్ అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్ బిల్లు కలెక్టర్ వెంకన్న అటెండర్ రామయ్య లు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ప్రధానంగా వికాస్ డైరీ మిల్క్ షాప్ కి ఇతర షాపులకు అడ్డంగా పెట్టుకుని ఉన్న పండ్ల వ్యాపారాలను కొనసాగిస్తూ షాపు లు పెట్టుకున్న వారికి అంతరాయం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రభాకర్ కోరిన నేపథ్యం లో సిఐ స్పందించి చొరవ తీసుకొని పోలీస్ టీం తో పాటు మున్సి పల్ సిబ్బంది సమన్వయంతో సమస్య పరిష్కరించడంతో పట్టా దారులు యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరిం చేందుకు కృషిచేసిన రూరల్ సిఐ రాజుకు మున్సిపల్ అధికారు లకు ఖమ్మం ప్రెస్ క్లబ్ తరఫున ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బొజ్జరాయి గూడెంలో పోలవరం నిర్వాసితుల గ్రామ శాఖ సమావేశం





**ప్రజావాణి ప్రతినిధి పోలవరం మండలం ఏప్రిల్ . 7:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం బొజ్జరాయి గూడెం గ్రామ శాఖ సమావేశం పోలవరం ప్రాజెక్టు ముంపులో నిర్వాసితులైన గిరిజనులకు ఇచ్చిన భూములను లెవెలింగ్ చేసి సాగు నీటివసతి ప్రభుత్వమే కల్పించాలి..జూవీ గ్రామ శాఖ సమావేశం డిమాండ్.జూవీ పార్టీ బొజ్జ రాయి గూడెం గ్రామ శాఖ సమావేశం పాంద్రూమ్ రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం 2027 కళ్ళ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం అని గొప్పలు చెప్పుతున్నారు గాని ప్రాజెక్ట్ ముంపులో ఉన్న నిర్వాసితులకు పునరావాసం గురించి, గిరిజనులకు భూమికి భూమి ఇచ్చి వ్యవసాయానికి సాగు నిరివ్వలనిగాని, అలాగే నిర్వాసిత చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి గురించి గానీ, వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఎప్పుడన్న మాట్లాడుతున్నారా, అడుగుతున్నారా,అని ప్రశ్నించారు.బొజ్జ రాయి గూడెం గ్రామస్తులకు ఎటపాక మండలం రాయిని పేట గ్రామంలో ఇచ్చినభూములకు సరి అయిన భూ రికార్డులులేక వారి పేర్లు వెబ్ సైట్ లో లేక 2019 నుండి ఇప్పటికీ రైతు భరోసా,అన్నదాత సుఖీ భవ డబ్బులు పడటం లేదు ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైకరి కి నిదర్శనం అన లా ,లేదు గిరిజనులను ముమ్మాటికి మోసం చేస్తుంది అని విమర్శించారు.రాజధాని అమరావతి రైతుల కు కోరుకున్న భూ ప్యాకేజీ ఇచ్చి, ఇల్లు కట్టే దానికి ప్లాట్ ఇచ్చి ,ప్రతి రైతుకు నెలకు 6000 వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు వారి కో న్యాయం మనకో న్యాయం మా ,అని ప్రశ్నించారు.అంటే పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్నవారు ఎక్కువ మంది గిరిజనులు అణగారిన పేదలు అనేగా ప్రభుత్వం లో,అధికారం లో ఉన్న వారి ఉద్దేశం అని దుయ్యబట్టారు. ఈ ప్రాంత గిరిజనులు మీ మోస పూరిత మాటలు వినే రోజులు పోయాయి, ప్రభుత్వం పై పోరాడే రోజులు వచ్చాయి అని హెచ్చరించారు. చివరి నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ప్రజలను సమీకరించి జూవీ పార్టీ పోరాడుతుందని అన్నారు.41 కాంటూరు లో నష్ట పరిహారం ఇస్తున్న గ్రామాల గిరిజనులకు తక్షణమే భూమికి భూమి ఇచ్చి చదును చేసి ఇవ్వాలి. వ్యవసాయానికి సాగు నీటి వసతి కల్పించాలి.పునరావాస కాలనీలో ఉపాధి హామీ పథకం కల్పించాలి.రేషన్ బియ్యం అదే ప్రాంతంలో ఇవ్వాలి.చదువుకున్న నిర్వాసిత యువతకు ఉద్యోగ అవకాశాలు లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి .50 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్వాసితుడుకి అమరావతి రైతులు కు ఇచ్చే పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మండల కమిటీ సభ్యులు బి.రామారావు శాఖ సభ్యులు నానుపల్లి వెంకటేశ్వరావు మోసం హరీష్ sode సుమన్ గుండం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఆపాలి శాంతికావాలి..

● గ్యాస్ ,పెట్రోల్ ,డీజల్ ధరలు తగ్గించాలి.. ● లిబరేషన్ పార్టీ డిమాండ్







**పలాస ప్రజావాణి ప్రతినిధి** మంగళ వారం పలాస తహశీల్దార్ కార్యలయం ఎదుట సిపిఐ యంయల్ లిబరేషన్ పార్టీ అధ్వర్యంలో పార్టీ ప్రజాసంఘాల సమన్వయంతో ధర్నా నిర్వహిస్తూ..డిప్యూటీ తహశీల్దార్ గిరి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు,రాష్ట్రకమిటీ సభ్యులు మద్దిల రామారావు,,ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్,రైతుసంఘం. జిల్లా నాయకులు వంకల అప్పయ్య పోతనపల్లి అప్పారావు,ఎఐసిసిటియు పలాస పట్టణ నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు,కుత్తుం లోకనాదం,మామిడి వెంకటరావు,మద్దిల రాజారావు,గేదెల జగదీష్,బైనపల్లి రామారావు,సార పాపయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రపంచ స్థాయిలో అమెరికన్ సామ్రాజ్యం, ఇజ్రాయిల్ జోడీగా ఇరాన్, క్యూబా లాంటి దేశాలపై యుద్ధం ప్రక టించి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తో చిన్న చిన్న దేశాలు సంక్షోభంలో కూరికి పోయి, అల్లాడి పోతున్నాయి. దీనితో పాటుగా ప్రపంచ దేశాలతో పాటు బారత దేశం అత్యధికంగా కార్మిక రంగం సంక్షోబంలో కూరకు పోయింది. వేల మంది ఉద్యోగాలు తిరిగి భారతకు పయనమై రోడ్డున పడ్డారు. దీన్ని ప్రభావంతో గ్యాస్ , పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి పోయి, నిత్యరసర వస్తువుల దరలు తో భారత ప్రభుత్వం పూర్తిస్థాయి సంక్షోబం లో కూరుకుపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరి పాలన అందించడంలో విఫలమైంది. నీ ఆరోపణలు ఉన్నాయి.

# అన్ని స్కానింగ్ యంత్రాలకు తప్పనిసరి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

● ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**పిసి పిఎన్డిటి చట్టం 1994, రూల్స్ 1996 ను జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం పిసి పిఎన్డిటి చట్టంపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా జడ్జిలు డి. రాం ప్రసాద రావు, వి.శ్రీనయ్య, అదనపు డిసిపి బి.రామానుజంలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలకు సంబంధించి 10 కొత్త దరఖాస్తులు, 11 రెన్యువల్, మొత్తం 21 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. తదుపరి సమావేశంలో పూర్తి వివరాలతో రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.ప్రతి స్కానింగ్ యంత్రం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌లో ఉండాలని, అర్హత కలిగిన వారు మాత్రమే స్కానింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి స్కాన్‌కు సంబంధించిన వివరాలను ఫారం-ఎఫ్ లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, అన్ని రిఫరల్ వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. మొబైల్ స్కానింగ్ యంత్రాలు అనుమతించబడవని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రం ఫారం-ఎఫ్ వివరాలను ప్రతి నెలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పిసి పిఎన్డిటి కేసులు






5, ఎమ్‌టీపీ కోర్టు కేసులు 3 ఉన్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.ఖమ్మం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం 2010 క్రింద మొత్తం 658 సంస్థలు నమోదు అయ్యాయని రెన్యువల్, కొత్త అనుమతులు మంజూరు చేసే సమయంలో అన్ని నిబంధనలను తప్పనిసరిగా రెండు, మూడు సార్లు సమగ్రంగా పరిశీలించాలని, ఈ విషయంలో ఏ చిన్న అంశం కూడా విస్మరించకుండా, ప్రతి ప్రమాణాన్ని ఖచ్చితంగా ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఐ.ఎం.ఏ. అధ్యక్షులు డాక్టర్ ఎస్. రెహనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్ఓ డా. చందూ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణుమాధవ్, కమిటీ సభ్యులు, ఎన్జీఓ ఎం. కుముదిని, డిసిపిఓ విష్ణు వందన, సంబంధిత అధికారులు,




తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసం: నిందితుడి అరెస్ట్

● ఉద్యోగాలు ఇప్పిస్తానని 5 లక్షల రూపాయల వసూలు.



**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (ప్రజావాణి):**పోలీసు ఉద్యోగాలిప్పిస్తామని నమ్మబలికి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

నమ్మించి వంచించిన వైనం

మండల కేంద్రానికి చెందిన బోళ్ళ సుజిత్ అతని తమ్ముడు శ్రీకాంత్ ఉద్యోగాల కోసం హనుమకొండలో ఉంటూ కానిస్టేబుల్ మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. ఈ క్రమంలో శ్యాంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన కర్రు నాగరాజు వీరికి పరిచయమయ్యాడు. తనకు ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కానిస్టేబుల్ లేదా హోంగార్డ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని నమ్మించాడు.

రూ. 5 లక్షలు వసూలు.. ఆపై పరారీ

నాగరాజు మాటలను నమ్మిన సుజిత్ మరియు జెల్ల చందు కుటుంబ సభ్యులు ఉద్యోగాల కోసం సుమారు 5 లక్షల రూపాయలను అతనికి అందజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత నాగరాజు తన అసలు స్వరూపాన్ని బయటపెట్టాడు. చెప్పిన ప్రకారం ఉద్యోగాలు ఇప్పించకపోగా, అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతూ తప్పించుకో సాగాడు. బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో నాగరాజు పరారయ్యాడు.

పోలీసుల రంగప్రవేశం.

తాము మోసపోయామని గ్రహించిన బాధితుడు బోళ్ళ సుజిత్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు నాగరాజును అదుపులోకి తీసుకుని విచారించగా మోసం చేసినట్లు అంగీకరించాడు. దీంతో నిందితుడిని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు.

● సిడిపిఓ వినత శ్రీ.

**బంగారుపాళ్యం ఏప్రిల్ 7: ప్రజావాణి:** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని కీరమంద గ్రామంలో జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు, అలాగే మహిళ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో,బాల్య వివాహాలు, కౌమార గర్భాల నివారణపై కళాజాత ఆధారిత సాంస్కృతిక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహాలు కౌమార దశలో, గర్భ ధారణ వల్ల కలిగే అనర్థాలపై కళాజాత బృందం చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి జిల్లా నుండి ఐ.సి.డి.ఎస్ అధికారులు సిడిపిఓ వినత శ్రీ, అంగన్వాడి సూపర్వైజర్ ఫమీద, చైల్డ్ హెల్ప్ లైన్ రాజేంద్ర, హాజరు, కావడం జరిగింది. అనంతరం ఆశ కళాబృందం చే బాల్యవివాహాలు, కౌమార గర్భధారణ,మా దకద్రవ్యాలు,పైన సాంస్కృతిక, అవగాహన పాటతో ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కలుగ జేయడం జరిగింది. అనంతరం బాల్య వివాహాలను ఉద్దేశించి



ఐ.సి.డి.ఎస్, సిడిపిఓ వినత శ్రీ, మాట్లాడుతూ పుస్తకాలు చేత పట్టాల్సిన చిట్టి తల్లులు, బాల్యంలోనే పెళ్లి పీటలు ఎక్కుతున్నారని అన్యం పుణ్యం ఎరుగని ఆ పుత్తడి బొమ్మల మెడలు పుస్తెలతాడు వారి జీవితాలకు భారంగా మారిందని తెలిపారు. తెలియని వయసులో పట్టుమని 18 ఏళ్లు కూడా నిండని ఆ పసిపాపల పై సంసార బాధ్యతలు గుదిబండల మారుతున్నాయని, పేదరికం ఒకవైపు, ఆడపిల్ల భారం తీరుతుందని కన్నో ళ్లే సంసారం అనే సాగరంలోకి నెట్టేస్తున్నారని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలు, పేద కుటుంబాల్లో నే జరుగుతున్నాయని, చిన్న వయసులోనే గర్భం దాల్చి అనారోగ్యన బారినపడి జీవితాలు మగ్గిపోతున్నాయని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు తెలుసుకొని జాగ్రత్త పడాలని తెలిపారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ రాజేంద్ర మాట్లాడుతూ, బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన వెంటనే సమాచారం అందజేయాలని, అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కీ సమాచారం అందజేయాలని, అలాగే ఎవరైనా బాల్యవివాహాలను ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రోత్సహిస్తే వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష,అలాగే లక్ష రూపాయలు జరినామా కూడా విధించబడుతుందని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు ఆడపిల్లను కాపాడుకోవాలని, చదివించి మంచి భవిష్యత్తును అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కలకట రెడ్డప్ప అనంత కుమార్ గుర్రప్ప సుబ్రహ్మణ్యం, మునిరాజా, అలాగే అంగన్వాడి సిబ్బందులు, ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం లు, డ్వాక్రా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన అడిషనల్ సివిల్ జడ్జి శ్రీమతి అర సుధారాణి.

**మంథని. మన ప్రజావాణి.** మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సుధారాణి గారు సందర్శించారు ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఆరోగ్యశ్రీ సేవల గురించి పతలాజికల్ ల్యాబ్ డయాలసిస్ సెంటర్ ఫార్మర్స్ ని సందర్శించారు గడువు తీరనున్న మందులను పరిశీలించారు వారి వెంట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రగోత్తం రెడ్డి ఏజిపి బోట్ల ఆంజనేయులు న్యాయవాదులు బి విజయ్ కుమార్ శశిభూషణ్ కాచే బానాజీ శ్రీలక్ష్మి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు



# శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 23 ద్విచక్రవాహనాలు స్వాధీనం.
- బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు.
- సిరిసిల్ల డీస్పీ నాగేంద్ర చారి.

**సిరిసిల్ల/ప్రజావాణి :**జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని సిక్‌వాడలో డిఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలు, గంజాయి వంటి నిషేధిత పదార్థాలను గుర్తించేందుకు నార్కోటిక్ డాగ్స్‌ను వినియోగించారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర



వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే అనుమానిత వ్యక్తులు లేదా నేరస్తులను గుర్తించడం సులభమవుతుందని డిఎస్పీ తెలిపారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే ప్రధాన ఉద్దేశమన్నారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.అలాగే కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నియంత్రణలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐలు శ్రీకాంత్, ఉపేందర్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని పలువురుపై అట్రాసిటీ కేసు నమోదు

● పరస్పరం ఫిర్యాదు చేసుకున్న ఇరు వర్గాలు.. 12 మందిపై కేసు

**చెన్నారావుపేట ఏప్రిల్ 7 (ప్రజావాణి)** మండలంలోని అమీనాబాద్, బాపునగర్ గ్రామాల మధ్య చోటుచేసుకున్న గొడవ ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణకు సంబంధించి అమీనాబాద్ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో సహా ఇరు వర్గాలకు చెందిన 12 మందిపై కేసులు నమోదైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు...

బాపునగర్ గ్రామానికి చెందిన అజ్మీర రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమీనాబాద్ గ్రామానికి చెందిన పలువురిపై అట్రాసిటీ కేసు నమోదైంది. అమీనాబాద్ సర్పంచ్ ధారా రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్, సింగారబోయిన కుమారస్వామి, దయ్యాల రాజు, మునుకుంట రమేష్, చీర అశోక్, మంద శ్రావణ్ తనను కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడ్డారని రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎదురు కేసు నమోదు...మరోవైపు, అమీనాబాద్ గ్రామానికి చెందిన సింగారబోయిన కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపునగర్ వాసులపై కూడా కేసు నమోదైంది. గొడవ విషయమై మాట్లాడడానికి వెళ్లిన తనను అడ్డుకొని, బండిని నిలిపివేసి తిట్టి కొట్టారని కుమారస్వామి పోలీసులకు తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాపునగర్‌కు చెందిన అజ్మీర రాజు, భూక్యా రాజు, బాదావత్ గణేష్, బాదావత్ భాస్కర్, బాదావత్ రాజేందర్, అజ్మీర రాములపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ను తరలించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి పత్రం

- ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గం
- డంప్ యార్డ్ తరలింపున కు కృషి చేయాలని కోరిన నాయకులు
- ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని వెల్లడి.
- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి.

**జమ్మికుంటఏప్రిల్ 07 (ప్రజావాణి):**వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని,ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్,సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు,హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం అన్నారు.మంగళవారం రోజున సెక్రటేరియట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు,పాలకవర్గం,మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం





అందజేశారు.ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు.వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని,ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయంపై ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జేఏసీ నాయకులు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి నాయకులు పాల్గొన్నారు.

# వేసవి జాగ్రత్తలపై అవగాహన సదస్సు

● కార్మికుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

● ఆరోగ్య అధికారి డాక్టర్ పి. లోక్నాథ్ రెడ్డి




**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 7:**ఉద్యోగుల, కార్మికుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా సింగరేణి సంస్థ పనిచేస్తుందని, అందులో భాగంగానే గనుల వద్ద వేసవి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆరోగ్య అధికారి డాక్టర్ పి.లోక్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, డివై సి ఎం ఓ మధుకుమార్ ఆదేశానుసారం కెకె-5 గని పై ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.వడదెబ్బపై అవగాహన: డాక్టర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల కలిగే వడదెబ్బ లక్షణాలను వివరించారు. ఒకవేళ వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన తక్షణ ప్రథమ చికిత్స గురించి కార్మికులకు క్షుణ్ణంగా వివరించారు.ఎండలు మండిపోతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిరంతరం ద్రవ పదార్థాలను (మంచినీరు, ఓఆర్ఎస్, మజ్జిగ) తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యపానం, ధూమపానానికి ఈ వేసవి కాలంలో ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని ఆయన హెచ్చరించారు.గని మేనేజర్ శంభూనాథ్ పాండే, సేఫ్టీ ఆఫీసర్ చీకటి రమేశ్ మాట్లాడుతూ గనిపై పనిచేసే కార్మికులు అధికారుల సూచనలు పాటించి, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడంలో ఆరోగ్యం కీలకమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గని సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఏ. రవళి, యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకా వేయించాలి

- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఏకైక మార్గం:వైద్యాధికారి డాక్టర్ సరోజ

**చెన్నారావుపేట ఏప్రిల్ 07 (ప్రజావాణి) :**పద్నాలుగేళ్లు నిండిన ప్రతి అమ్మాయికి తప్పనిసరిగా హెచ్‌పీవీ వాక్సిన్ వేయించాలని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడుతూ.. హ్యూమన్ పాపిల్లోమా వైరస్ హెచ్ పి వి అనేది 200 కంటే ఎక్కువ రకాల వైరస్‌ల సమూహమని వివరించారు. ఈ వైరస్ శరీరంలో దీర్ఘకాలం పాటు ఉండటం వల్ల మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించాలంటే సకాలంలో టీకా వేయించుకోవడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు.ఏప్రిల్ 2011 నుండి ఏప్రిల్ 2012 మధ్య జన్మించి, 14 ఏళ్లు నిండిన బాలికలందరూ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ పొందాలని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని టీకా వేయించుకోవాలి తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ టీకా విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా అర్హులైన బాలికలందరికీ వాక్సిన్ ఇప్పించాలని కోరారు.

# కేకే ఓసీపీ లో కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) పర్యటన

- భద్రతా ప్రమాణాల పరిశీలన



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 7:** సింగరేణి సంస్థ కార్పొరేట్ జీ.ఎం (సేఫ్టీ) సాయిబాబు మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ను, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గని లోపలికి వెళ్లి క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.గనిలో ప్రస్తుత పనితీరును సమీక్షించిన అనంతరం, అధికారులకు, కార్మికులకు ఆయన పలు భద్రతా సూచనలు చేశారు. ఉత్పత్తి కంటే రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గనిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో సాయిబాబుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఎన్. రాధాకృష్ణ జీఎం మందమర్రి ఏరియా, కె. రఘుకుమార్ జీ.ఎం (సేఫ్టీ), బీ.పీ.ఏ రీజియన్, లలితేంద్ర ప్రసాద్ ఎస్.ఓ టు జీ.ఎం,ఎం. మల్లయ్య ప్రాజెక్ట్ ఆఫీసర్, కే.కే ఓ.సీ.పీ, ఎన్. పైడయ్య సేఫ్టీ ఆఫీసర్ కేకే ఓ సి పి,ఎన్. వెంకటవంశిధర్ ప్రాజెక్ట్ ఇంజనీర్, శ్రీధర్ గౌడ్ ఇన్‌చార్జ్ మేనేజర్, తదితర అధికారులు, భద్రత విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కామాక్షి ఆలయాన్ని సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 7:**తెలంగాణ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి సోమవారం రాత్రి మందమర్రి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాక్షి ఆలయాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సాదర స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ఆలయ ప్రసస్తిని ఆమెకు వివరించారు. అనంతరం ఆమె చేత ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మహిళా పూజారులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని పూలు పళ్ళు సారే అందజేసి ఆశీర్వదించారు. వీరి వెంట ప్రభుత్వ ఉపాధ్యాయురాలు బండ శాంకరి ఉన్నారు.

# ఘనంగా టిడిపి నేత జన్మదిన వేడుకలు.



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 7 ప్రజావాణి:**చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మధునాయుడు పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యం లో అతని నివాసంలో ఘనంగా నిర్వహించారు.భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పలువురు టిడిపి నాయకులు, శ్రేయోభిలాషులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్.పి.జయప్రకాష్ నాయుడు,ఎన్.పి.ధరణి, ఎన్నారై వల్లేరు కళ్యాణ్, లోకనాథ నాయుడు,హేమచంద్ర నాయుడు, కొండేటి శివ,మాధవ నాయుడు,రమణ, సదకుప్పం హేమచంద్ర నాయుడు, ప్రకాష్ నాయుడు చెన్నకేశవ నాయుడు సూరి నాయుడు, శరత్, 170 గొల్లపల్లి పంచాయతీకి చెందిన మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎఫ్ సంస్థ మేనేజర్ చేతివాటం: రూ. 9 లక్షలు స్వాహా?

- విత్తనాలు పంపిణీ చేయకుండానే నిధుల గోల్‌మాల్ జీతాల్లో కోత
- విధిస్తున్నారంటూ క్షేత్రస్థాయి సిబ్బంది ఆవేదన
- విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుల డిమాండ్

**చెన్నారావుపేట ఏప్రిల్ 07 (ప్రజావాణి):**గ్రామాల్లో అటవీ వనరులను పెంపొందించి, పేదలకు జీవనోపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేయాల్సిన సీపీఎఫ్ సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ సంస్థలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలో సంస్థ మేనేజర్ వ్యవహారశైలిపై అటు సర్పంచ్‌లు, ఇటు క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

తీర్మానాలు తీసుకున్నారు.. విత్తనాలు ఇవ్వలేదు!

గత ఫిబ్రవరి మాసంలో మండలంలోని సుమారు 30 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శుల నుంచి విత్తనాల సరఫరా పేరుతో సంస్థ ప్రతినిధులు తీర్మానాలు చేయించుకున్నారు. తీర్మానాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా, నేటికీ గ్రామాలకు విత్తనాల పంపిణీ జరగలేదు. ఈ క్రమంలో సుమారు రూ.9 లక్షల రూపాయల నిధులను సదరు మేనేజర్ స్వాహా చేసినట్లు సర్పంచ్‌లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కల్పన పేరుతో నమ్మించి నిధులను దారి మళ్లించడంపై గ్రామ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది కడుపు కొడుతున్న మేనేజర్!

సంస్థలో రాత్రింబగళ్లు కష్టపడి పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. వారికి రావాల్సిన వేతనాల్లో మేనేజర్ భారీగా కోత విధిస్తున్నట్లు తెలుస్తోంది.మాకు ఆశ పెట్టి పని చేయించుకుని, చివరకు రావాల్సిన జీతాల్లో 75 శాతం మేనేజరే తీసుకుంటున్నారు అని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.అడిగితే ఉద్యోగాల నుంచి తీసేస్తామనే బెదిరింపులు వస్తున్నాయని వారు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

అధికారులు స్పందించాలి..

ఒక మంచి ఉద్దేశంతో పనిచేయాల్సిన సంస్థలో ఇలాంటి అక్రమాలు జరగడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్ఓ మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని బాధితులు కోరుతున్నారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామాలకు రావలసిన విత్తనాలను, సిబ్బందికి రావాల్సిన వేతన బకాయిలను ఇప్పించాలని వారు వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ సర్కారుసిరసపల్లిలో డంపింగ్ యార్డు రద్దు చేయకుంటే ఎన్జీటీ ని ఆశ్రయిస్తాం

- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 7 (ప్రజావాణి):**హుజురాబాద్ నియోజకవర్గం సిరసపల్లిలోప్రజలు చేపట్టిన ఒక రోజు నిరాహారదీక్ష కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి సంఘీభావం ప్రజలు చేపట్టిన డంపింగ్ యార్డు ఉద్యమం చూస్తుంటేతెలంగాణ ఉద్యమంగుర్తొస్తుంది పోరాటం చేస్తే ఏదైనా సాధించుకోవచ్చని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చెప్పారుహుజురాబాద్ ప్రజలు ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకెళితే డంపింగ్.యార్డురద్దవుతుందిడంపింగ్ యార్డు కోసం సర్కారు నయాపైసాపెడుతాలేదు ప్రభుత్వంటెండర్లు వేసిపెద్దపెద్దకార్పొరేట్.కంపెనీలకుఅప్పజెప్పుతుందిప్రభుత్వం గత ఏడాది టెండర్లు పిలిచిఇప్పుడు మళ్లీ టెండర్లు పిలుస్తున్నారురాంకి అనే సంస్థ హుజురాబాద్ ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ అనే కంపెనీ పెడతామని భూమి చూడటం జరిగిందిఆర్డీఓ ను అడిగితే ప్రభుత్వ భూమి ఎంత ఉందని 120 ఎకరాల ప్రభుత్వ భూమి వివరాలు ప్రభుత్వంఆడిగినట్లుచెప్పారుహైదరాబాద్ జవహర్ నగర్ లో 60



వేల మంది ప్రజలు డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగ,దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ కూడా ఈ రాంకి సంస్థ డంపింగ్ యార్డు నిర్వాహణ చూస్తోందిడంపింగ్ యార్డు ద్వారా వాసన రాదుఅన్నీ మేమే చూసుకుంటామని మాయ మాటలు చెపుతారు ప్రజలు నమ్మి మోసపోవద్దుసీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్-సికింద్రాబాద్ లెక్క వరంగల్-కరీంనగర్ ను జంటనగరాలను చేస్తామని చొప్పదండి సభలో ప్రజలకు మాయమాటలు చెప్పారుసీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి గా ఉండి గిసొంటి దిక్కుమాలిన మాటలేంటి ప్రభుత్వానికి



చిత్తశుద్ధి ఉంటే జపాన్ లోని టోక్యో నగరంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డు పెట్టాలిబ్యాంకుల్లో అప్పుల కోసమే గిసొంటి చెత్త పనులు చేస్తున్నారుహుజురాబాద్ ప్రాంతాన్ని మరో జవహర్ నగర్ లెక్క మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందికాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో వేస్ట్ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చి కట్టండిప్రజలు ఒక రోజు నిరాహారదీక్ష ను విజయవంతంగా కొనసాగించండి సిరసపెల్లిలో పెట్టదలుచుకున్న డంపింగ్ యార్డును రద్దు చేయాలిప్రభుత్వం పెట్టదలుచుకుంటే సర్కారు సొమ్ముతో పెట్టాలిప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు కూడా వేస్తాం.

# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం

- ఇద్దరు వార్డెన్లు సస్పెన్షన్
- జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశం
- గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో, వసతిగృహాలలో పర్యవేక్షణ కరువు
- గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే విద్యార్థులకు శాపం

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 07):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం రోజు విస్తృతంగా పర్యటిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు, వివిధ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు, విద్యార్థుల సంక్షేమం, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించి, లోపాలు గమనించిన చోట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటగా ఇల్లందు వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి ఎదుట ప్రైవేట్ అంబులెన్స్ నిలిపి ఉంచడం గమనించి దాని అవసరం, అనుమతులపై అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ కార్యకలాపాలు నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన వివరణ ఇవ్వాలని ఆర్ఎంఓను ఆదేశించారు.

ఇన్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసి కేసుల సంఖ్య, సేవల నాణ్యతపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేసులు అధికంగా నమోదవుతున్న కారణాలను అధ్యయనం చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించి విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఆసుపత్రికి అవసరమైన అంబులెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఒక బాధితుడు అందజేసిన వినతి పత్రంపై స్పందించిన కలెక్టర్, అత్యవసర సమయంలో ప్రవేట్ అంబులెన్స్ మాట్లాడుకున్నప్పటికీ అధిక డబ్బు ఆశతో నిర్లక్ష్యం వహించడం వల్ల, రోగి మరణించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సేవల్లో నిర్లక్ష్యం జరిగిందని భావిస్తూ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. అత్యవసర సేవల్లో ఎటువంటి లోపాలు సహించబోమని స్పష్టం చేశారు.

అనంతరం ఇల్లందు ట్రైబల్ వెల్ఫేర్ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, వంటశాలలో సిద్ధం చేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం విభిన్న వంటకాలు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల పోషణలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి సరుకుల నాణ్యత, నిల్వ విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని భవనం మరమ్మతులు, ఫ్యాన్లు, తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.









ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్,విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, భోజన నాణ్యత, బోధనపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సమయానికి సంబంధించి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడం, మెనూ పాటించకపోవడం, పరిశుభ్రత లోపాలు గమనించి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించబోమని స్పష్టం చేస్తూ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్ భరత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఇల్లందు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్‌కు విద్యార్థులు వార్డెన్ సిబ్బంది ఎవరు లేకపోవడం గమనించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వసతి గృహ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించడంతో సంబంధిత వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, నిర్ణీత సమయానికి భోజనం సిద్ధం కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల్లో లోపాలు గమనించి










వార్డెన్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం తప్పనిసరి బాధ్యత అని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు వార్డెన్లను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశిస్తూ, విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత విషయాల్లో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓ రామ్ నివాస్, డ్యూటీ డాక్టర్ ప్రత్యూష, వస్తి గృహాలు వార్డెన్లు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థ.. ఒక్కో గ్రామానికి ముగ్గురు చొప్పున 30 వేల వాలంటీర్లు: మంత్రి తుమ్మల

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు భూసార ఆరోగ్య వాలంటీర్ల ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఇక్రిశాట్‌లో తొలి విడత సాయిల్ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను



వాడటాన్ని పెంచాలని సూచించారు. భూమి రసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే.. పండించిన పంటలో పౌష్టికాహారం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు జీలుగ, పిల్లిపెసర సహా ఇతర పచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూ సారాన్ని పెంచాలని హితవు పలికారు. పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల తెలిపారు. భూసార ఆరోగ్య పరిరక్షణను ఒక ఉద్యమంలా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు వాలంటీర్ల చొప్పున కేటాయించనున్నట్లు వివరించారు. ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు.. తమ పరిధిలో ఉన్న రైతులకు భూసారం ఎలా కాపాడాలి.. పంటకు భూమిని ఎలా తయారు చేయాలి అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను తీసుకువచ్చే నైపుణ్యాలను నేర్పిస్తారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే రైతు ఉత్సవాల్లో అన్నదాతలు భారీగా పాల్గొనేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఇక్రిశాట్‌లోని వ్యవసాయ క్షేత్రాలను ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్.. వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సహా పలువురు అధికారులతో కలిసి.. మంత్రి సందర్శించారు.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు జాగ్రత్త: సీపీ సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని. ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు. ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితులోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్



క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు. ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు:

**ములుగు, ఏప్రిల్ 7 :** అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ




ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కోఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# కేరళం ప్రజలారా మా సీఎం మాటలు నమ్మకండి.. మీ ఓటు ఆయనకే వేయండి:

**కేరళం:** అసెంబ్లీ ఎన్నికల ప్రచార వేడి తెలంగాణను తాకింది. దానికి కారణం సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు కేరళలో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేయటమే. ఇప్పటికే సీఎం రేవంత్.. కేరళం సీఎం పినరయి విజయన్ మధ్య మాటల యుద్ధం మట్నదలైంది. కేరళం ప్రజలను విజయన్ మోసం చేస్తున్నారని సీఎం ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పాలన అందిస్తోందని.. ఆరు గ్యారంటీలను అమలు చేసి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని రేవంత్ ఎన్నికల ప్రచారంలో తెలిపారు. కేరళంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గ్యారంటీలు అమలవుతాయని అక్కడి ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రేవంత్ హామీలకు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నిలువునా మోసం చేశారని ట్విట్టర్ వేదికగా ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా కాంగ్రెస్ ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని అన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా అన్ని హామీలను తొంగలో తొక్కారని అన్నారు. 'కేరళం ప్రజలకు తెలంగాణ బిడ్డ నుంచి సందేశం ఇస్తున్నా. తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కేరళంలో ప్రచారం చేస్తున్నారు. నేను కేరళం ప్రజలను కోరుతున్నా.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయింది. ఆరు గ్యారంటీలు ఇచ్చి హాఫ్ గ్యారంటీ మాత్రమే అమలు చేశారు. ఆ తర్వాత ఏ హామీని అమలు చేయలేదు. నేను తెలంగాణ బిడ్డను. తెలంగాణలో ఉంటున్నా. త్వరలోనే నేను తెలంగాణలో పొలిటికల్ పార్టీ పెట్టబోతున్నాను. తెలంగాణ బిడ్డగా నమ్మకంతో చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే తెలంగాణ మహిళలను నెలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను, బోనస్ ఇవ్వకుండా రైతులను, పెన్షన్లను పెంచకుండా వృద్ధులను, రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను మోసం చేశారు. మట్నత్తంగా తెలంగాణలో కాంగ్రెస్ హిస్టరీ మట్నత్తం మోసపూరితమే. కాంగ్రెస్ పార్టీకి మోసం, అవినీతి ఈ రెండే తెలుసు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎం మాదిరిగా చూస్తోంది. కేరళ ఎన్నికలకు సైతం తెలంగాణ నుంచే డబ్బు వెళ్తోంది. కేరళం ప్రజలను నా విజ్ఞప్తి ఇదే. విజయన్ గారు ఇప్పటికే అద్భుతమైన పాలన అందించారు. మీ అందరిని కోరతున్నా.. మా సీఎం మాటలు నమ్మకుండి. దయచేసి లెఫ్ట్‌కు ఓటేయండి, పినరయి విజయన్ గారిని గెలిపించండి. ఇది నా రిక్వెస్ట్.' అని కవిత వీడియో రిలీజ్ చేశారు.

# ఒక్క ఏడాదిలోనే వేల కోట్లు దోచేసిన సైబర్ నేరగాళ్లు - వారి అంతిమ లబ్ధిదారు ఎవరు?

**హైదరాబాద్ :** రోజురోజుకు అంతకంతకూ పెరిగిపోతున్న సైబర్ నేరాల అంతిమ లబ్ధిదారులు ఎవరో తేల్చడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు దృష్టి సారించారు. మాయమా టలతో అమాయకులు బ్యాంకు ఖాతాలను కొల్లగొట్టి దారి మళ్లించిన నిధులు, తద్వారా నేరగాళ్లు సమకూర్చుకున్న ఆస్తులను జప్తు చేసే దిశగా పావులు కదుపుతోంది. దర్యాప్తులో భాగంగా ఆయా ఖాతాదారులకు నోటీసులిచ్చి విచారణ చేయనుంది. కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు భారీ స్థాయిలో నమోదవు తున్నాయి. వేల కోట్లను దోచేస్తున్నారు : పల్లె, పట్టణమనే తేడా లేకుండా అవకాశమున్న ప్రతిచోటా ప్రతి ఒక్కరిపై సైబర్ నేరగాళ్లు పంజా విసిరి అందినకాడికి దోచేస్తున్నారు. అమాయకులు, ఉన్నత విద్యావంతులు, ఉన్నతాధికారులు కూడా వీరి బాధితులు కావడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లో ఓ వ్యక్తి అత్యధికంగా రూ.16 కోట్లు పోగొట్టుకోవడం ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం. మొత్తంగా సైబర్ నేరగాళ్లు 2025లో దేశవ్యాప్తంగా రూ.22,495 కోట్లు, 2024లో రూ.22,845 కోట్లు దోచేశారంటే ఎంత మంది జీవితాలు




ప్రశ్నార్థకం అవుతున్నాయో ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. ఫిర్యాదులో జాప్యంతో చేయిదాటిపోతూ : సైబర్ నేరాలను నియంత్రించేందుకు దర్యాప్తు సంస్థలు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేరగాళ్ల మోసాలకు అడ్డుకట్ట మాత్రం పడడం లేదు. ఈ క్రమంలో ఈ తరహా నేరాలను నియంత్రించి, బాధితులకు ఊరట కలిగించేందుకు కేంద్రం ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) పేరుతో ప్రత్యేక వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే 1930 నంబరుకు ఫోన్ కాల్? చేస్తే ఖాతా నుంచి కొల్లగొట్టిన డబ్బు నేరగాడి ఖాతాలో జమకాకుండా ఆపేందుకు ప్రయత్నిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాల నుంచే జరిగేవి : అయితే చాలామంది ఆలస్యంగా ఫిర్యాదు చేస్తుండటంతో ఫలితం అంతంత మాత్రంగానే ఉంటుంది. దేశవ్యాప్తంగా 2020 నుంచి ఇప్పటివరకూ సైబర్ నేరాల కారణంగా బాధితులు సుమారు రూ.55 వేల కోట్లు పోగొట్టుకోగా రూ.8,690 కోట్లను మాత్రమే తిరిగి ఇప్పించగలిగారు. మిగతా సొమ్మును నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో మటుమాయం చేశారు. ఇందులో ముఖ్యమైన 252 కేసుల్లోనే రూ.35,925 కోట్లకుపైగా నగదు దారి మళ్లినట్లు గుర్తించిన ఈడీ తాజాగా వాటిపై దృష్టి కేంద్రీకరించింది. ఆయా రాష్ట్రాల పోలీ సులు నమోదు చేసిన కేసుల వివరాలను అనాల సిస్ చేస్తున్నారు. గతంలో రాజస్థాన్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, దిల్లీ తదితర ప్రాంతాల నుంచే ఎక్కువ ఈ సైబర్ నేరాలు జరిగేవి. ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఆ ఖాతాదా రులతో నేరగాళ్లకు సంబంధం ఏంటీ? : ఇటీవల సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన లావాదే వీలన్నీ బ్యాంకు ఖాతాల ద్వారానే జరిగాయని గుర్తించిన ఈడీ ఆయా ఖాతాదారులను విచారణ చేసేందుకు సిద్ధమవుతోంది. అంతిమంగా డబ్బు ఎవరి ఖాతాలో జమైంది ఆ ఖాతాదారుతో నేరగాళ్లకు ఉన్న సంబంధం ఏమిటి? సొమ్మును దేనికి ఉపయోగించారనే విషయాలపై ఆరా తీయనుంది. ఆస్తులను జప్తు చేయడంతో బాధితులకు పంపిణీ : అనుమానిత ఖాతాల్లో ఉన్న సొమ్ము, కూడబెట్టుకున్న ఆస్తులను జప్తు చేయడంతోపాటు న్యాయస్థానం ఆదేశాల మేరకు బాధితులకు పంపిణీ చేయాలన్నది ఈడీ దర్యాప్తు ముఖ్య ఉద్దేశం. క్రిప్టోగా మార్చి విదేశాలకు తరలించినట్లు గుర్తిస్తే ఆ ఖాతాలు ఎవరివో తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని సంబంధిత అధికార వర్గాల తెలిపినట్లు సమాచారం. వృద్ధులు పరువు పోతుందన్న భయంతో సైబర్ నేరగాళ్లు అడిగినంతా నగదు ఇచ్చేస్తున్నారు. పోలీసులు, మీడియా కల్పిస్తున్న అవగాహనతో ఇటీవల వేల కోట్ల డబ్బులు సైబర్ నేరగాళ్లు కాజేస్తుండటం కలకలం సృష్టిస్తోంది.

# మీడియా సంస్థలపై వైసీపీ నేతల బెదిరింపు ధోరణి సరికాదు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 ():** ఏబీఎన్ ) సంస్థల మీద వైసీపీ నేతలు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు (శ్రీ) పేర్కొన్నారు. ప్రజస్వామ్యంలో మీడియాపై దాడులు చేయడం సరైన పద్ధతికాదన్నారు. (మంగళవారం) ఆయన ఏబీఎన్‌తో మాట్లాడారు. గతంలో కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు ఇదే తరహా దాడులు చేసేవారని ప్రస్తావించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలని.. బెదిరింపు ధోరణి సరికాదన్నారు. బాధ్యతాయుతమైన ఏబీఎన్ లాంటి సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని ఖండిస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు.

# మూడు నెలల రేషన్ పంపిణీ.. క్యూలైన్‌లో గంటల తరబడి తిప్పలు

**హైదరాబాద్ :** ప్రభుత్వం ఏప్రిల్ నెలలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ బియ్యం తీసుకునేందుకు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం సరిపడా రేషన్ సరఫరా చేయడంలో విఫలమవడంతో వినియోగ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా ప్రాంతాల్లో రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో లేవని షాపులను



మూసివేశారు. తెరిచి ఉన్న షాపులకు వెళ్లి వినియోగదారులు ఆరా తీయగా.. డీలర్లు స్టాకు రావడం లేదని సమాధానం ఇచ్చి తిప్పి పంపిస్తున్నారు. చాలా చోట్ల భారీ క్యూలైన్ లో గంటల తరబడి రేషన్ బియ్యం తీసుకోవడానికి క్యూలో నిలబడ్డారు. బయోమెట్రిక్ సర్వర్ సరిగ్గా రావడం లేదని.. అందువల్ల చాలా సమయం పడుతుందని రేషన్ షాప్ వద్ద ఉన్న వినియోగదారులు తెలియజేశారు. సికింద్రాబాద్, వారాసిగూడ సీతాఫల్ మండి, ఇందిరానగర్, కంటోన్మెంట్, రసూల్‌పుర పోలీస్ లైన్, గన్ బజార్ తదితర ప్రాంతాలలో రేషన్ షాపుల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

# ఈ కారుపై 95 ట్రాఫిక్ చలనాలు, రూ.35వేలు ఫైన్ - 3 సార్లు తప్పించుకుని ఎట్టకేలకు పోలీసులకు చిక్కి

**ఎల్బీనగర్:** ఏదైనా అత్యవసరంగా పని ఉంటేనో, తొందరపాటులోనో ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, మరిచిపోయి హెల్మెట్ ధరించకపోవ డం లాంటి ఉల్లంఘనలు అప్పడప్పుడు జరగుతుంటాయి. అలా అనుకోకుండా ఒకటి రెండు సార్లు జరిగి ఉండొచ్చు. కానీ ఓ వ్యక్తి కారుపై ఏకంగా 95 ట్రాఫిక్ చలన్లు ఉన్నాయి. అన్ని ఉన్నా చెల్లించకుండా మూడుసార్లు తప్పించుకున్న ఓ ప్రబుద్ధుడు ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. అతడి కారుపై ఉన్న చలాన్లు చూసి పోలీసులే షాక్ అయ్యారు. ఈ ఘటన ఎల్బీనగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం : ఎల్బీనగర్ పరిధిలోని ఓ బస్టాప్ సమీపంలో సాధారణ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో కారులో అటువైపుగా వచ్చిన సురేశ్ అనే వ్యక్తిని ట్రాఫిక్ పోలీసులు ఆపారు. వాహన వివరాలు తనిఖీ చేయగా ఆ కారుపై 95 ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.34,600 చలనా జరిమానాలు బకాయి ఉన్నట్లుగా తేలింది. జరిమానాలు పెండింగ్?లో ఉండి, వాటిని చెల్లించకుండా, ట్రాఫిక్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఒకే వాహనంపై అన్ని చలాన్లు ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు షాక్ అయ్యారు. దీంతో ఆ వాహనంపై కేసు నమోదు



చేసి స్వాధీనం చేసుకున్నారు. పెండింగ్ చలాన్లు మొత్తం చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్లాలని కారు యజమానికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. దీనికి అతడు నిరాకరించడంతో కారును స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుప రుస్తామని ట్రాఫిక్ సీఐ డి.వెంకటేశ్వర్లు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి తప్పించుకు తిరుగుతున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై రవికుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్, రమేశ్ నాయక్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. కనీస నిబంధనలూ పట్టవు : రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్‌ను కలిగి ఉండాలి. ట్రాఫిక్ నిబంధ నలకు అనుగుణంగా నంబరు ప్లేటు కలిగి ఉండాలి. బైక్ నడిపేవారైతే హెల్మెట్, కార్లు వాహనాలైతే సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.

బుధవారం, ఏప్రిల్ 08, 2026

ప్రజావాణి తెలుగు డైలీ



# ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులు.. ఖండించిన నేతలు

**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపై వైసీపీ దాడులను హోం మంత్రి వంగలపూడి అనితతోపాటు పలువురు నేతలు ఖండించారు. మంగళవారం ఏబీఎన్‌తో హోంమంత్రి మాట్లాడుతూ.. డైవర్షన్ కోసమే ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులకు పాల్పడిందని ఆరోపించారు. నేరప్రవృత్తి కలిగినవారే దాడులకు పాల్పడతారని వ్యాఖ్యలు చేశారు. మావిగన్‌ను పిల్లలు కూడా అంగీకరించడం లేదని తెలిపారు. జగన్ వ్యాఖ్యలను గుడ్డిగా నమ్మడం సరికాదన్నారు. ఇబ్బంది ఉంటే లీగల్‌గా వెళ్లాలని.. దాడులు సరికాదని హోంమంత్రి అనిత తెలిపారు. జగన్ తీరుపై ఎంపీ ఫైర్‌ఏబీఎన్- కార్యాలయాలపై దాడులు పిరికిపంద చర్యలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. వేమూరి రాధాకృష్ణ వాస్తవాలే చెప్పారని తెలిపారు. తప్పులు సరి చేసుకోకుండా అల్లరి చేయిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అమరావతికి అనుకూ



లమని జగన్ చెప్పలేదా అని గుర్తుచేశారు. ఆ తరువాత మాట మార్చి మూడు రాజధానులని మూడు ముక్కలాడింది జగన్ కాదా అంటూ నిలదీశారు. ఇప్పుడు మావిగన్ పేరుతో కామెడీ పీస్‌గా మారిందీ జగన్‌నే అని అన్నారు. ఇన్ని డ్రామాలు ఆడినా జగన్‌ను గుడ్డిగా అనుకరించేవారిని ఏమనాలని మండిపడ్డారు. జగన్ తానా అంటే తందానా అనే వారే ఆయన చుట్టూ ఉన్నారని అన్నారు. 'పుట్టి పెరిగిన భూమి, ఊరుపై మమకారం లేదా. జగన్ ఏం చెబితే దాన్ని గుడ్డిగా సమర్థించడమేనా. పైకి వారు మాట్లాడుతున్నా... జగన్ తీరు చూసి వారే నవ్వుకుంటున్నారు. మొన్న కొంతమంది ఎంపీలు కూడా మా వద్దకు వచ్చి తమ గోడు చెప్పుకున్నారు. జగన్‌ను గుడ్డిగా అనుకరించే వారిని చూస్తే ముత్యాల ముగ్గులో రావుగోపాలరావు సీన్లు గుర్తు వస్తున్నాయి' అంటూ ఎంపీ అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదని హితవుపలికారు. మీ తప్పులు ఇవి అని చెబితే దాడులు చేస్తారా అంటూ నిలదీశారు. చట్టం చూస్తూ ఊరుకోదని.. జైలుకు పంపిస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ హెచ్చరించారు. కక్షసాధింపు చర్యే: ఎంపీ అప్పలనాయుడు ఏబీఎన్ సంస్థలపై వైసీపీ దాడులను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించా రు. జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ మూకలు దాడులు చేశాయని ఆరోపించారు. వందశాతం ఇది కక్షసాధింపు చర్యే అని ఎంపీ అన్నారు.జగన్ ఆదేశాలతోనే దాడులు: రవి నాయుడుఏబీఎన్ ప్రసారం చేసిన విషయంలో తప్పేముందని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రశ్నించారు. ఏబీఎన్ వాస్తవాలు చెప్తే దుష్ప్రచారం చేస్తారా అంటూ మండిపడ్డారు. ఏబీఎన్- సంస్థల ఎండీ రాధాకృష్ణ జీవిత చరిత్ర అందరికీ తెలుసన్నారు. వైసీపీ పార్టీ కరపత్రిక సాక్షి ప్రచారాలపై రోజూ దాడి చేయా లి కదా అని ప్రశ్నించారు. సాక్షిలో రోజూ విష ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రోత రాతలు రాస్తున్న సాక్షిని ఏం చేయాలో వైసీపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్ ఆదేశాల తోనే ఏబీఎన్‌పై దుష్ప్రచారం, దాడులు చేశారని శాప్ చైర్మన్ రవి నాయుడు ఆరోపించారు.

## ఫ్యాక్షన్ బెదిరింపులకు భయపడే వ్యక్తి రాధాకృష్ణ కాదు

**అమరావతి, ఏప్రిల్ 07:** 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ రాద్ధాంతం చేసింది. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు తీవ్ర ఆందోళనకు దిగారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి లక్ష్యంగా ఆందోళనకారులు వికృత క్రీడలు సాగించారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది. నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సాక్షి హైదరాబాద్ ఆఫీస్‌కు ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరంలో ఉంది అన్న



సంగతి మర్చిపోవద్దు జగన్ గారు. మీడియా కథనాల పట్ల నిరసనలు తెలియజేసే పద్ధతి ఇది కాదు' అని లోకేశ్ అన్నారు.'మీలాంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్‌కు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ గారు భయపడే రకం కాదు. మీ నాన్నగారు ఆంధ్రజ్యోతి కార్యాలయం పైకి బుల్డోజర్లు పంపించినా ఏబీఎన్ ఆర్కే గారు వెనక్కి తగ్గలేదు. మీ నాన్నగారు పంపిన బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయి. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం అయిన మీడియా ప్రశ్నిస్తే జవాబు చెప్పాలి. కథనం ప్రచురిస్తే ఆధారాలతో ఖండించాలి. కథనం ప్రసారం చేస్తే తప్పయితే తప్పని చెప్పగలగాలి.

## వారి చొరవతోనే అమరావతి అజరామరం






**అమరావతి, ఏప్రిల్ 7:** రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్ట్ సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్ట్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని మహిళా రైతులు.న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్ట్ ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ రైతులు, రైతు మహిళలు నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్ట్‌కు మహిళా రైతులు హారతి పట్టగా.. సాష్టాంగ ప్రమాణం చేశారు రైతులు. హైకోర్ట్ వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు

# ఏపీ హైకోర్టులో అంబటి రంబాబు పిటిషన్.. రఘురామకృష్ణ రాజును ఫాలో అయ్యారా!

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు కస్టడీలో తనను చిత్రహింసలు పెట్టారంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సిట్, సీఐడీ కాకుండా.. స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేయాలని, తనను హింసించినందుకు పోలీసులపై కేసు నమోదు చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు విన్నవించారు. బాధ్యులైన పోలీసులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరారు. అలాగే తనను కస్టడీకి తీసుకున్న సమయంలో సీసీటీటీ ఫుటేజ్‌ను కూడా భద్రపరిచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగా.. గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా రిమాండ్ విధించారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న



సమయంలో తనను కస్టోడియల్ టార్చర్‌కు గురిచేశారని అంబటి రాంబాబు ఆరోపిస్తునారు. అందుకే ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో టీడీపీ నేతలు గుంటూరులోని ఓ ఆలయం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీ విషయంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య వివాదం రేగింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఆలయం దగ్గర పూజలు చేసేందుకు వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. అంబటి రాంబాబు తనను అడ్డుకోవడంపై పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించారంటూ టీడీపీ నేతలు ఆరోపించారు. చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ కార్యకర్తలు భగ్గుమన్నారు.. గుంటూరు నవభారత్ నగర్‌లోని అంబటి ఇంటిని ముట్టడించారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి కూడా మహిళా కార్యకర్తలతో కలిసి అక్కడికి వెళ్లారు. అంబటి వెంటనే చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి.. అంబటి ఇంట్లో ఫర్నీచర్‌ను కొందరు ధ్వంసం చేశారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అదుపు చేశారు.. అంబటి నివాసం దగ్గర భారీగా పోలీసుల్ని మోహరించారు. ఆ తర్వాత అంబటిని నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులోనే కస్టోడియల్ టార్చర్ అంటూ అంబటి రాంబాబు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.గత ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న రఘురామకృష్ణ రాజు కస్టోడియల్ టార్చర్ కేసు కూడా చర్చనీయాంశమైంది. రాజద్రోహం కేసులో తనను అరెస్ట్ చేసి గుంటూరు తీసుకొచ్చిన పోలీసులు చిత్రహింసలు పెట్టారని రఘురామ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదంటూ ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ మరోసారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సిట్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సేమ్ టు సేమ్ రఘురామలాగే అంబటి రాంబాబు కూడా పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు.. తనను కస్టోడియల్ టార్చర్ చేశారని చెబుతున్నారు.

## అమరావతికి సరికొత్త వెలుగులు చట్టబద్ధతతో పెట్టుబడిదారులకు భరోసా

రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి కలను సాకారం చేసే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో దెబ్బతీసిన బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పాదుకొల్పింది. అమరావతికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వం మరింత భరోసాను అందించింది. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడమే కాకుండా, గెజిట్‌లో కూడా అధికారికంగా నోటిఫై చేయబడింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీంతో ఢిల్లీ నుంచి రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు విషయంలోనూ ఆశించిన మద్దతు లభిస్తోంది. శరవేగంగా నిర్మాణాలు: రాజధాని అమరావతి ప్రాంతం నేడు జీవకళను సంతరించుకుంది. దీన్ని పూర్తి చేసేందుకు 20,000 మందికి పైగా కార్మికుల రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రధాన రహదారులు, జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పుంజుకున్నా



యి. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సివిల్ సర్వెంట్లు, గెజిటెడ్ అధికారులు, ఎన్జీవో సిబ్బంది, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం నిర్దేశించిన అపార్ట్‌మెంట్ టవర్ల నిర్మాణం, అలాగే న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల కోసం ఉద్దేశించిన భవనాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఐకానిక్ భవనాలుగా శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయాలు నిర్మిస్తున్నారు. వీటికి సంబంధించి టవర్లను రెండేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. 7 అంతస్తుల సీఆర్?డీఏ భవనాన్ని, దాని పక్కనే ఉన్న మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ పద్ధతిలో నిర్మించారు. ప్రస్తుతం సీఆర్?డీఏ, ఏడీసీ సంస్థలతో పాటు పురపాలక శాఖ విభాగాలు అన్నీ ఇక్కడి నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ భవనం అత్యంత సుందరంగా రూపుదిద్దుకుంటోంది. వచ్చే నవంబర్ లేదా డిసెంబర్ నాటికి అక్కడ క్వాంటమ్? కంప్యూటర్ ఏర్పాటు కానుంది.ఒక్కో సంస్థ అడుగిడుతోందిలా!వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బ తీసిన అమరావతి బ్రాండ్ ఇమేజ్?ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. అమరావతిని పురోగతిని ఇకపై ఎవరూ అడ్డుకోలేరని బ్యాంక్‌లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడిదారుల్లో ప్రభుత్వం నమ్మకాన్ని కలిగించింది. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా అమరావతిలో రూ.44,600 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.2014-2019 మధ్య భూములు తీసుకున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు సంస్థల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఒకే రోజున 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎస్ఆర్ఎం, విట్ విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అదనంగా మరో 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సంస్థలు ప్రస్తుతం తమ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నాయి.బిట్స్ అమరావతి క్యాంపస్‌ని రూ.1000 కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్ఎల్ఆర్ఐ, నేషనల్‌లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు కూడా త్వరలోనే తమ నిర్మాణ నిర్మాణాలు ప్రారంభించనున్నాయి.

## అలాంటి వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లింది


**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్- కార్యాలయంపై(వైసీపీ దాడికి ప్రయత్నించడాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. మీడియా స్వేచ్ఛపై దాడి చేయడం వైసీపీ సంస్కృతికి నిదర్శనమన్నారు. అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన మీడియాపై వైసీపీ దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ పాలనలో మీడియా సంస్థలపై అనేక వేధింపులు జరిగాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు రౌడీ మూకలతో మీడియా కార్యాలయాలపైకి వెళ్లడం దారుణమని మంత్రి అన్నారు.వైసీపీ రౌడీ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బెదిరింపులు, దాడులతో మీడియాను భయపెట్టే రోజులు పోయాయన్నారు. దాడులు, ఒత్తిళ్లకు



భయపడకుండా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ.. మీడియాను నడిపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. మహిళల పట్ల వైసీపీ నాయకుల వైఖరిని ప్రజలు మర్చిపోరని తెలిపారు. మీడియాను అణగదొక్కే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అన్నవరం, చిన్న తిరుపతి దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల నియామకం





**అమరావతి, ఏప్రిల్ 07:** రాష్ట్రంలోని మరో రెండు ప్రముఖ దేవాలయాలకు ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఎన్.వి.సుధాకర్ రావుతోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. అలాగే కాకినాడ జిల్లా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా ఇనుకంటె వెంకట రోహిత్‌తోపాటు 16 మంది ట్రస్ట్ బోర్డు సభ్యులను నియమించింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ రెండు దేవాలయాల్లోని పాలక మండలి సభ్యులుగా 13 మంది టీడీపీ, 2 జనసేన, ఒక బీజేపీ సభ్యులకు చోటు కల్పించింది. ఇప్పటికే తిరుమల తిరుపతి, విజయవాడ దుర్గ గుడి, శ్రీశైలం దేవాలయాల చైర్మన్లు, పాలక మండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా నామినేటెడ్ పోస్టులను దశల వారీగా భర్తీ చేసిన విషయం విదితమే.2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడి బరిలో నిలిచి 164 స్థానాలను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, దేవాలయాల పాలక మండలిలో ఈ మూడు పార్టీలకు చెందిన నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.

# ఇలాంటి సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్

**అమరావతి, ఏప్రిల్ 7:** ఏబీఎన్-సంస్థలపైవైసీపీ నేతల దాడులపై మంత్రులు కొలుసు పార్థసారది), ఆనం రామనారాయణ రెడ్డి(స్పం ంచారు. జగన్‌పై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ మూకల దాడులు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులకు నిదర్శనమన్నారు. జగన్‌కు, తన వైసీపీ గూండా గ్యాంగ్‌కు ప్రజాస్వామ్యం అంటే చులకన భావమంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ ఓ నియంత అని.. తన మాటే అందరూ వినాలనే స్వభావం ఆయనదన్నారు. జగన్‌కు తన భజన చేసే మీడియా తప్ప... మిగిలిన మీడియా అంటే విద్వేషభావమని అన్నారు. జగన్, తన పార్టీ నేతలు చేసే దుర్మార్గాలను, కుట్రలను బట్టబయలు చేసే మీడియాపై జగన్ దాడులు చేయించారని మంత్రి ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా 4వ స్తంభం అన్న ఇంగిత జ్ఞానం కూడా జగన్‌కు లేదు... రాదు అని మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్యంపై దాడులకు పాల్పడే సైకోలకు సంకెళ్లు, సెంట్రల్ జైళ్లే సరైన ట్రీట్మెంట్ అని తెలిపారు. ప్రజాస్వామ్యానికి మనం ఏమి ఇస్తామో.. అది కూడా అలాగే తిరిగి ఇస్తుందన్నారు. 151 నుంచి 11 సీట్లకు పడిపోయినా జగన్ అండ్ కో కు సిగ్గూ, శరం లేకుండా మీడియాపై దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఏబీఎన్‌పై వైసీపీ




మూకల దాడులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. జగన్ తెచ్చిన మావిగన్ చేతిలోనే ఆయన రాజకీయ భవిష్యత్తు బలికావడం ఖాయమని మంత్రి పార్థసారథి వ్యాఖ్యలు చేశారు.సిగ్గు మాలిన చర్య: మంత్రి ఆనం రామనారాయణప్రజాస్వామ్యాన్ని అవమానించేలా మీడియా సంస్థలపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వైసీపీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నించడం దారుణమని మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే గొంతును అణచివేయడం వైసీపీ సంస్కృతి అని తీవ్ర విమర్శలు చేశారు. ఆందోళన ముసుగులో దాడులు చేసి భయపెట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. అమరావతి అంశంపై 'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రజలకు నిజాలు చెబుతున్న మీడియాను టార్గెట్ చేయడం దారుణమన్నారు. జగన్ వ్యాఖ్యలను ప్రశ్నించినందుకే ఏబీఎన్‌పై దాడులు జరగడం విచారకరమన్నారు.

'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ రాజకీయ లాభాల కోసం హింసను ప్రోత్సహించడం ప్రమాదకరమని హెచ్చరించారు. రౌడీ మూకలను వెంటేసుకొని స్వయంగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మీడియా సంస్థపై దాడికి పాల్పడడం వారి కుసంస్కారానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూసి రాష్ట్ర ప్రతి'మావిగన్' పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను అంగీకరించలేని పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు.

# డేవిడ్ వార్నర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్ డేవిడ్ వార్నర్ పీకల దాకా మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. సిడ్నీలోని మౌబ్రా ప్రాంతంలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న వార్నర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వెంటనే స్థానిక స్టేషన్‌కు తరలించారు. ఆస్ట్రేలియాలో అనుమతించిన దానికంటే దాదాపు రెట్టింపు స్థాయిలో మద్యం సేవించి అతడు డ్రైవింగ్ చేసినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో తేలింది. తప్పతాగి కారు నడుపుతూ ఆస్ట్రేలియా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను అతడిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు వెళ్లిన వార్నర్, మే నెలలో జరిగే కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లో డేవిడ్ భాయ్ గా విశేష ప్రజాదరణ పొందిన వార్నర్ ఇలా తాగి పట్టుబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సోషల్ మీడియాలో టాలీవుడ్ పాటలకు డ్యాన్సులు చేస్తూ ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ స్టార్ ఆటగాడు, ఇప్పుడు ఏకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టై పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కడం క్రీడా వర్గాల్లో సంచలనంగా మారింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో మలబార్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఆపి ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్నారు. అదే సమయంలో అటుగా వచ్చిన ఒక వ్యాన్ తనిఖీ కేంద్రానికి కొద్దిగా దూరంలోనే ఆగిపోయింది. దీనిని గమనించిన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని వాహనంలో ఉన్న 39 ఏళ్ల వార్నర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అతను పరిమితికి మించి మద్యం తాగినట్లు పాజిటివ్ ఫలితం వచ్చింది. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు మౌబ్రా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ నిర్వహించిన మరో పరీక్షలో అతని రక్తంలో 0.1 శాతం ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. చట్ట ప్రకారం ఇది నేరం కావడంతో అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేశారు.

# సీఎస్‌కేలో పెను మార్పులు తప్పవా?



ఐపీఎల్ 2026 సీజన్‌లో పాత వైభవానికి దూరమైన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ( తో జరిగిన మ్యాచ్‌లో ఎదురైన ఘోర పరాజయం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో, తదుపరి మ్యాచ్‌లో జట్టును తిరిగి విజయాల బాట పట్టించేందుకు యాజమాన్యం, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ భారీ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రధానంగా దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ కీలక బాధ్యతల్లో కనిపించనుండగా, 'బేబీ ఏబీ'గా పిలవబడే డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్సీబీతో జరిగిన పోరులో సీఎస్‌కే బ్యాటింగ్ మరియు బౌలింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమైంది. ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధిస్తున్నా బౌలర్లు కట్టడి చేయలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో సీఎస్‌కే బౌలింగ్ దారుణంగా ఉంది. బ్యాటింగ్‌లో కూడా టాపార్డర్ విఫలమవ్వడం జట్టును పతనం అంచుకు తీసుకెళ్లింది. ఈ పరాజయంపై సోషల్ మీడియాలో అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని మ్యాచ్‌లుగా ధోనీ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమవుతున్నారు. అయితే, జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ధోనీ అనుభవం అవసరమని యాజమాన్యం భావిస్తోంది. మైదానంలో వ్యూహరచనలో కెప్టెన్ రుతురాజ్‌కు ధోనీ మరింత చురుగ్గా సహకరించనున్నారు. ముఖ్యంగా ఫీల్డ్ సెట్టింగ్, బౌలింగ్ మార్పుల విషయంలో ధోనీ మార్క్ నిర్ణయాలు తదుపరి మ్యాచ్‌లో కనిపిస్తాయని సమాచారం. ధోనీ ఫిట్‌నెస్‌పై కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ, జట్టును గట్టెక్కించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ ప్రస్తుతం సీఎస్‌కే బెంచ్‌కే పరిమితమయ్యాడు. కానీ, మిడిలార్డర్ విఫలమవుతుండటంతో అటాకింగ్ బ్యాటర్ అవసరమని జట్టు భావిస్తోంది. బ్రెవిస్ తనదైన శైలిలో సిక్సర్ల వర్షం కురిపించగలడు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అతని సామర్థ్యం జట్టుకు అదనపు బలంగా మారుతుంది. విదేశీ ఆటగాళ్ల కోటాలో ఒకరిని తప్పించి బ్రెవిస్‌ను తుది జట్టులోకి తీసుకునే యోచనలో కోచ్ ఫ్లెమింగ్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.





# నటితో క్రికెటర్ అర్ష్‌దీప్ సింగ్ డేటింగ్!

ఐపీఎల్ 2026లో టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా తన వ్యక్తిగత జీవితంతో అర్ష్‌దీప్ వార్తల్లో నిలిచాడు. క్రికెటర్ ఒక అమ్మాయి చేయి పట్టుకున్నట్లు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది అభిమానులు చేతిపై టాటూ, గోళ్లపై ఉన్న ఆర్ట్ గుర్తించి, ఆమె మరెవరో కాదు సమ్రీన్ కౌర్ అని చెబుతున్నారు. ఇక అది మొదలుకుని అర్ష్‌దీప్, సమ్రీన్ ప్రేమలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అర్ష్‌దీప్ సింగ్ షేర్ చేసిన ఫోటోలలో తను ఒక అమ్మాయి చేయి పట్టుకున్నాడు. కానీ అందులో ఆమె ముఖం కనిపించడం లేదు. అమ్మాయి చేతిపై చిన్న టాటూ మాత్రం ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అభిమానులు ఈ టాటూతో అమ్మాయి ఎవరని గుర్తించారు. ఆమె పంజాబీ నటి సమ్రీన్ కౌర్ అని చెబుతున్నారు. క్రికెటర్ ఫోటోలో అమ్మాయి చేతిపై ఉన్న టాటూ, చేతిపై ఉన్న టాటూ ఒకేలా ఉన్నాయని అంటున్నారు. ఆ తర్వాత సమ్రీన్ కౌర్ మ్యాచ్‌లు చేసేందుకు స్టేడియానికి రాగా.. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో ఫోటోలు షేర్ చేసింది.

# రాజస్థాన్, ముంబై మ్యాచ్‌కు ఆటంకం..

ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థార్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య గౌహతి వేదికగా జరగాల్సిన మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం 7 గంటలకే టాస్ వేయాల్సి ఉండగా.. వర్షం ఆటంకం కలిగిస్తోంది. గౌహతిలో గత మూడు గంటల నుంచి వర్షం పడుతోంది.సాయంత్రం 4.30 గంటల నుంచే చిన్నపాటి వర్షం మొదలైంది. దాంతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పేసారు. వర్షం ఆగితేనే ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. లేకుంటే టాస్ పడకుండానే రద్దయ్యే ప్రమాదం పొంచి ఉంది. కనీసం ఐదు ఓవర్ల ఆటను నిర్వహించేందుకు కటాఫ్ టైమ్ 10.56 గంటలుగా నిర్ణయించారు. అప్పటి వరకు అంపైర్లు వేచి చూడనున్నారు. కనీసం 5 ఓవర్ల ఆట సాధ్యమైతేనే మ్యాచ్ ఫలితాన్ని తేల్చనున్నారు. లేదంటే రద్దు చేసి ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు.సోమవారం కోల్‌కతా నైట్‌రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య కోల్‌కతా వేదికగా జరగాల్సిన మ్యాచ్‌కు వర్షార్పణమైన సంగతి తెలిసిందే. వరుసగా రెండు మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించడంతో ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్‌లో శుభారంభం అందుకున్న ముంబై ఇండియన్స్.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఓటమిపాలైంది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఎలాగైన విజయం సాధించి మళ్లీ విజయాల బాట పట్టాలనే కసితో ముంబై ఇండియన్స్ ఉంది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి జోరు మీద ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచి హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలని భావిస్తోంది.

# జట్టులో చేరనున్న మిచెల్ స్టార్క్



ఈ ఐపీఎల్ సీజన్ లో ఇప్పటివరకు బోణీ కొట్టని జట్లు అంటూ ఏవైనా ఉన్నాయంటే అవి చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్. ఈ రెండు జట్లు కూడా ఆడిన మ్యాచ్ లన్నీ ఓడిపోయాయి. చెన్నై మూడు, గుజరాత్ రెండింట్లో పరాజయం పాలయ్యాయి. తమ ప్రత్యర్థులకు రెండేసి చొప్పున పాయింట్లను ధారదాత్తం చేశాయి. ఈ వరుస ఓటములు చెన్నై సూపర్ కింగ్స్ ను మాత్రం తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. హేటర్స్ కు ట్రోలింగ్ స్టఫ్ ను అందించాయి. ఈ పరిస్థితుల మధ్య ఈ రెండు జట్లనూ ఎదుర్కొనబోతోంది ఢిల్లీ కేపిటల్స్. దెబ్బతిన్న పులుల్లా ఉన్న గుజరాత్, చెన్నైతో ఈ నెల 8, 11 తేదీల్లో మ్యాచ్ లను ఆడాల్సి ఉంది. 18న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టబోతోంది. ఇప్పుడీ మూడు మ్యాచ్ లకు కూడా స్టార్ పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ దూరం అయ్యాడు. ఇప్పటివరకు ఆడిన రెండింట్లోనూ నెగ్గి దూకుడు మీదున్న ఢిల్లీ కేపిటల్స్.. తన జైత్రయాత్రను కొనసాగించాలంటే స్టార్క్ అవసరం ఎంతైనా ఉంది. ఈ స్టార్ ఆటగాడు మరో మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని తెలుస్తోంది. భుజం, మోచేతి గాయాల నుంచి ఆస్ట్రేలియాలో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. అక్కడే కోలుకుంటోన్నాడు. ఇప్పటివరకు జట్టుతో కలవలేదు కూడా. అత్యంత కీలకమైన ఈ మూడు మ్యాచ్ లకూ ఈ స్టార్ బౌలర్ సేవలను జట్టు కోల్పోనుంది. మిచెల్ స్టార్క్ ఈ సీజన్‌లో ఏదో ఒక సమయంలో జట్టుతో చేరతాడని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఆశాభావంతో ఉంది. ఈ ఎడమచేతి వాటం బౌలర్ లేనప్పటికీ అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. బౌలింగ్ యూనిట్ అద్భుత ప్రదర్శన చేసింది. ముఖేష్ కుమార్, లుంగి ఎన్‌గిడి, టీ నటరాజన్ కీలక ఓవర్లలో కచ్చితత్వంతో బౌలింగ్ చేశారు. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ వంటి స్పిన్నర్లు మిడిల్ ఓవర్లల్లో సత్తా చాటుతున్నారు. చెన్నై, గుజరాత్, బెంగళూరుతో ఆడాలంటే మాత్రం అదనపు బౌలింగ్ వనరులు తప్పనిసరి. ఈ పరిస్థితుల్లో స్టార్క్ జట్టులో చేరితే బాగుంటుందని ఆశించింది గానీ, అది సాధ్యపడేలా లేదు. గాయంతో ఉన్నప్పటికీ స్టార్క్ జట్టు యాజమాన్యంతో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నాడు. ప్రస్తుతం భుజం, మోచేతికి అయిన గాయం నుంచి కోలుకుంటున్నానని, వీలైనంత త్వరగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చేరడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ స్పష్టం చేశాడు. ఈ సీజన్ ప్రారంభంలో అందుబాటులో లేనందుకు అభిమానులకు క్షమాపణ సైతం చెప్పాడు.

## ఐపీఎల్ వల్లే సర్వనాశనమయ్యా.. : ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్



భారత ప్రీమియర్ లీగ్ ఎంతోమందికి వరంగా మారితే, తన విషయంలో మాత్రం అది శాపంగా మారిందని ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఐపీఎల్ వల్ల తన క్రికెట్ ప్రయాణం ఎలా దెబ్బతిన్నదో వివరిస్తూ ఆయన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుపై తీవ్ర విమర్శలు గుప్పించాడు. పీటర్సన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను ఐపీఎల్‌లో ఆడాలని నిర్ణయించుకున్న సమయం నుంచి ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు తనపై కక్షగట్టిందని పేర్కొన్నాడు. తాను భారత్‌లో జరుగుతున్న ఈ లీగ్‌లో పాల్గొనడం బోర్డులోని పెద్దలకు నచ్చలేదని, అందుకే తనపై రకరకాల కుట్రలు పన్నా రని ఆయన ఆరోపించాడు. మీడియాను కూడా తనపైకి ఉసిగొ ల్పి, తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించారని పీటర్సన్ వాపోయాడు. “నేను ఐపీఎల్ కోసం చాలా త్యాగాలు చేశాను. ఆ నిర్ణయం వల్లే నా కెరీర్ నాశనమైంది. నేను ఇంగ్లాండ్ తరపున 104 టెస్టులు ఆడాను, కానీ నాకు 150 నుంచి 160 టెస్టులు ఆడే సత్తా ఉంది. కేవలం బోర్డు వ్యతిరేకత వల్లే 33 ఏళ్లకే నా అంతర్జాతీయ క్రికెట్ ముగిసిపోయింది” అని ఆయన తెలిపాడు. ప్రస్తుత ఇంగ్లాండ్ ఆటగాడు జోస్ బట్లర్ తనకు కృతజ్ఞతలు చెప్పాడని, తన పోరాటం వల్లే నేడు ఇంగ్లాండ్ ఆటగాళ్లందరికీ ఐపీఎల్‌లో ఆడే స్వేచ్ఛ దొరికిందని పీటర్సన్ గుర్తుచేశాడు. ఇంతటి అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ, రాజకీ యాల కారణంగా తాను త్వరగా రిటైర్ అవ్వాల్సి వచ్చిందని ఆ యన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి.

# వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రేలకు బీసీసీఐ షాక్



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రతిష్టాత్మకంగా భావించే అండర్-25 జట్టు ఎంపికలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాబోయే కాలంలో భారత టెస్ట్ జట్టుకు వెన్నెముకగా నిలిచే ఆటగాళ్లను గుర్తించేందుకు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన 25 మంది సభ్యుల జాబితాలో వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రే పేర్లు లేకపోవడం గమనార్హం. శ్రీలంకలో జరగనున్న రెడ్ బాల్ క్రికెట్ సిరీస్ కోసం భారత అండర్-19, అండర్-25 జట్లు పయనమవనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది.ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ముగిసిన వెంటనే, బీసీసీఐ ఈ ప్రత్యేక నాలుగు రోజుల మ్యాచ్‌ల టోర్నమెంట్‌ను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న 64 మంది అత్యుత్తమ యువ క్రికెటర్లను నాలుగు జట్లుగా విభజించి ఈ పోటీలు నిర్వహిస్తారు. ఈ ప్రతిభావంతులను ఎంపిక చేయడానికి ఒక ప్రత్యేక ప్రాతిపదికను అనుసరించారు. అందులో 25 మంది ఆటగాళ్లు సి.కె. నాయుడు ట్రోఫీ, అండర్-23 వన్డే మ్యాచ్‌ల నుంచి, మరో 25 మంది ఆటగాళ్లను రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ వంటి ప్రధాన టోర్నీల నుంచి ఎంపిక చేశారు. మిగిలిన 14 స్థానాలను ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా భర్తీ చేయనున్నారు.వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మ్హాత్రే వంటి మేటి ఆటగాళ్లను ప్రాథమిక జాబితాలో చేర్చకపోవడానికి ఒక బలమైన కారణం ఉంది. వీరిద్దరూ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బిజీగా ఉన్నారు. ఆయుష్ మ్హాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరపున, వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత ఎంపిక చేసే టాప్ 14 మంది ఆటగాళ్ల జాబితాలో వీరి పేర్లు ఉండే అవకాశం మెండుగా ఉందని సమాచారం. కాబట్టి అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ప్రస్తుతం ఎంపికైన జట్టులో ఆయుష్ దోసేజా, యశ్ ధుల్, మయాంక్ వర్మ, ఆయుష్ పాండే, శాశ్వత్ రావత్, మహేష్ పిథియా, రాజ్ లింభాని, ఆర్య దేశాయ్, సిద్ధార్థ్ దేశాయ్, ఆకిబ్ ఖాన్, కార్తీక్ యాదవ్, విద్యాధర్ పాటిల్, కె. హిమతేజ, భువనగిరి పున్నయ్య, పుఖరాజ్ మాన్, యశవర్ధన్ దలాల్, పార్థ్ వత్స్, ఈడెన్ ఆపిల్ టామ్, హిమాన్షు సింగ్, అమన్ మోఖడే వంటి ఆటగాళ్లు ఉన్నారు.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది.



తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.

# అల్లరి నరేశ్ 'కనక దుర్గ'...

## కెమెరా స్విచాన్ చేసిన కొణిదెల సురేఖ

విలక్షణ నటుడు అల్లరి నరేశ్ హీరోగా 'కనక దుర్గ' అనే కొత్త చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సురేఖ కొణిదెల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన నిర్మాణ సంస్థ అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్న ఈ భక్తి ప్రధాన యాక్షన్ చిత్రానికి బీవీఎస్ రవి కథను అందించారు. ఇందులో కాజల్ చౌదరి హీరోయిన్‌గా, సుబ్బరాజు కీలక పాత్రలో నటించనున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మెగాస్టార్ చిరంజీవి అర్ధాంగి కొణిదెల సురేఖ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్వప్న దత్ గౌరవ దర్శకత్వం వహించారు.భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ సినిమా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం తెలిపింది. ఈ కార్యక్రమానికి అల్లు అరవింద్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీశ్ శంకర్, ప్రశాంత్ వర్మ, కోన వెంకట్, స్వప్న దత్ వంటి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు.దక్షిణ భారతంలో తమ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, ఇప్పుడు 'కనక దుర్గ'తో తెలుగులోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. తెలుగు నేల ఆధ్యాత్మికతతో ముడిపడి ఉన్న కథతో తమ ప్రయాణం మొదలవ్వడం ప్రత్యేకమని టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు బీవీఎస్ రవి, అజిత్ ఠాకూర్ పేర్కొన్నారు.



# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

--------





# అవును పెళ్లయ్యింది.... నలుగురు పిల్లలు

## విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.

# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్-జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

------



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷-లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట.అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.


Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com